నేటి కందం- నేటికి అందం

కాశకమై మన భారత
దేశమునకు నప్పు రీతి ధృవ యన్ జీ గా
దేశీయ హెలీకాప్టరు
రాశీకృత జ్ఞానమగుచు రంజన నొసగెన్ !!

(దేశీయ సాంకేతికతతో మన దేశపు అవసరాలకు అనుగుణంగా ధృవ యన్ జీ అనే దేశీయ హెలీకాప్టర్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం
తెలుగు దినపత్రిక

కొత్తదాన్ని స్వాగతిస్తూ
కొనసాగుడే జవసత్వం
మడిగట్టుక పాతలోనే
మగ్గిపోవుడే మూర్ఖత్వం.
మానవ పరిణామంలో
మార్పులెన్నో నూతనం
వస్తెనే కదా జీవితాలు
వెలిగే బతుకు కేతనం

చురక

-వేల్పుల నారాయణ
9440433475



website:www.netinijam.com   ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433   E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్   శుక్రవారం 2-1-2026   NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001.   సంపుటి :32   సంచిక:119   పేజీలు:6   వెల: రూ.1/-


# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం




హైదరాబాద్, జనవరి 1: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు గురువారం ప్రారంభమైందని, ఈ నెల 31 వరకూ జరుగుతాయి. ఈ సందర్భంగా అధికారులకు రాష్ట్ర రవాణా శాఖ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హెల్మెట్ లు బహుకరించారు.

మాసోత్సవాల సంబంధించిన పోస్టర్, వాహనాల స్టిక్కర్స్, విద్యార్థుల అవగాహన బుక్స్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా డీజీపీ బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ల అత్యధిక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ తొలగిస్తూనే దీనిపై అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులను, అధికారులను భాగస్వామ్యం చేస్తూ నెల రోజుల పాటు ప్లాన్ ఆఫ్ యాక్షన్‌సిద్ధం చేశామన్నారు.

ప్రతి విద్యార్థి వాళ్ళ తల్లిదండ్రుల నుండి తాము రోడ్డు నిబంధనలు పాటిస్తాం అని హామీ పత్రం తీసుకోవాలి అన్నారు. అతి వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు, సీటు బెల్ట్ పెట్టుకోక పోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అందరూ రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు.

రాష్ట్రంలో 1000 మంది రవాణా శాఖ అధికారులు ఉంటే కోటి 80 లక్షల వాహనాలు ఉన్నాయని, అందరూ వారికి వారుగా నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, లైసెన్స్ లు రద్దు చేస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్ర మంలో మీడియా విస్తృతంగా అవగాహన కల్పించాలి అని కోరారు.

# ధూప దీప నైవేద్య పథకంలో 24 దేవాలయాలు..
## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, జనవరి 1: రాష్ట్ర ప్రభుత్వ ధూప దీప నైవేద్య పథకంలో మంథని నియోజకవర్గం లోని 24 ఆలయాలను రాష్ట్ర దేవాదాయ శాఖ చేర్చినట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వీటిలో రామగిరి మండలం పన్నూరు శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర ఆంజనేయ స్వామి దేవాలయం, రత్నాపూర్ శ్రీ కోదండ రామాలయం, వకీల్ పల్లి లోని శ్రీ అభయాంజనేయ ఆలయ, ముస్త్యాల శ్రీ అభయాంజనేయ ఆలయాలు ఉన్నాయని పేర్కొన్నారు.

అలాగే మంథని మండలం చిన్న హోదాల మర్రిపాడు ఆంజనేయ స్వామి, మంతయంలోని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయం, మల్లారంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం, నాగారంలోని శ్రీ కోదండ రామాలయం, గంగాపూర్ లోని శ్రీ భక్త మల్లెల హనుమాన్ ఆలయం, వెంకటాపూర్ లోని శ్రీ అభయాంజనేయ ఆలయం, బెస్తపల్లిలోని శ్రీ అభయాంజనేయ ఆలయం, ఏ క్లాస్ పూర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, సిరిపురం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, గుంజపడుగులోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, మంథనిలోని శ్రీ అభయాంజనేయ ఆలయాలు ఉన్నట్లు తెలిపారు.

కమాన్‌పూర్ మండలం గుండారంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయం, కాటారం మండలం లోని కొత్తపల్లి శ్రీ అభయాంజనేయ ఆలయం, ఒడిపిలవంచ శ్రీ భూ నీల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం, అంకుసాపూర్ లోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం, జగ్గయ్యపల్లి శ్రీ అభయాంజనేయ ఆలయం, దామరకుంట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం, మహాదేవ పూర్ మండలం బొమ్మపూర్ శ్రీ హనుమాన్ శివ పంచాయతన్ ఆలయం, కుదురుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, ఎలికేశ్వరం శ్రీ అలకేశ్వర స్వామి ఆలయాలు ఈ పథకంలో చేర్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
## -సియం ఎ.రేవంత్ రెడ్డి





హైదరాబాద్, జనవరి 1:జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన దృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందర్భంలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ముఖ్యమంత్రిని కోరగా, ఆయన పై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్హారి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మొహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.

### సీయంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై కొనసాగుతున్న దాడులు
## మరో హిందువుపై దాడి... వంటికి నిప్పంటించిన హింసాత్మక మూక

న్యూ డిల్లీ జనవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో హిందువుపై దాడి చేశారు. డిసెంబర్ 31న షరియత్‌పూర్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిపై ఆయుధాలతో హింసాత్మక మూక దాడి చేసింది. ఆ తర్వాత వంటికి నిప్పంటించడంతో అతను తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. మీడియా నివేదికల ప్రకారం, బాధితుడిని 50 ఏళ్ల ఖోకన్ దాస్‌గా గుర్తించారు.

అతను ఇంటికి తిరిగి వస్తుండగా, కొందరు దుండగులు అతన్ని చుట్టుముట్టారు. పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి ఆ తర్వాత నిప్పంటించారు. దీంతో అతను తీవ్ర గాయాల పాలయ్యాడు. కాగా, గత 15 రోజుల్లో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన నాల్గవ దాడి ఇది.

మొదట, డిసెంబర్ 18న, మైమెన్‌సింగ్‌లో దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని ఒక మూక దారుణంగా చంపింది.ఆ తర్వాత అతని మృతదేహాన్ని రోడ్డు మధ్యలో ఉన్న ఒక చెట్టుకు వేలాడదీసి నిప్పంటించారు. ఇక, డిసెంబర్ 24న, బంగ్లాదేశ్‌లోని కాలిమోహర్ యూనియన్‌లోని హుస్సేన్‌దంగా ప్రాంతంలో ఒక మూక 29 ఏళ్ల అమృత్ మోండల్‌ను కొట్టి చంపినట్లు ఆరోపణలు వచ్చాయి. మైమెన్‌సింగ్‌లోని భలుకాలోని ఒక టెక్స్‌టైల్ ఫ్యాక్టరీలో జరిగిన మరో సంఘటనలో ఒక హిందూ యువకుడిని అతని సహోద్యోగి తుపాకీతో కాల్చి చంపాడు. ఇలా హిందువులపై వరుస దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోంది.

# కుత్బుల్లాపూర్‌లో నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి
## -బిర్యాని తిని 17 మంది అస్వస్థత..ఒకరు మృతి ..అపస్మారక స్థితిలో 15 మంది

హైదరాబాద్ జనవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ లో నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్ లో రాత్రి 17 మంది కలిసి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మద్యం తాగి అనంతరం బిర్యాని తినిన 17 మంది అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. వీరిలో పాండు (53) అనే వ్యక్తి మృతి చెందాడు. అపస్మారక స్థితిలో ఉన్న 15 మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# నంద్యాల జిల్లా తుడుముల గ్రామంలో దారుణం..
## -మద్యం మత్తులో పిల్లలకు విషం కలిపిన పాలు తాగించిన తండ్రి
## -ముగ్గురు పిల్లలు మృతి ..తండ్రి ఆత్మహత్య

నంద్యాల జనవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం తుడుముల గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో ముగ్గురు పిల్లలకు విషయం కలిపిన పాలు తాగించి చంపాడు. అనంతరం తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు.

సురేంద్ర భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నా డు. అనారోగ్యంతో గతేడాది ఆగస్టు 16న సురేంద్ర భార్య మహేశ్వరి (32) ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనతో గ్రామ ంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకుని.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతులు వేముల పాటి సురేంద్ర (35), కావ్యశ్రీ(7), ధ్యానేశ్వరి (4),సూర్య గగన్(2)గా పోలీసులు తెలిపారు.

# వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా..
# ఎయిర్ మార్షల్ నగేష్ కపూర్ బాధ్యతలు



న్యూఢిల్లీ, జనవరి 1: భారత వైమానిక దళం (ఐఏఎఫ్) వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా ఎయిర్ మార్షల్ నగేష్ కపూర్ బాధ్యతలు స్వీకరించారు. నాలుగు దశాబ్దాల పాటు దేశానికి విశిష్ట సేవలందించి బుధవారం పదవీ విరమణ చేసిన ఎయిర్ మార్షల్ నరమదేశ్వర్ తివారీ స్థానంలో ఆయన నియమితులయ్యారు. గురువారం ఢిల్లీలోని వాయు భవన్‌లో వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా ఎయిర్ మార్షల్ నగేష్ కపూర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఆ తర్వాత జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి వీర జవాన్లకు నివాళులర్పించారు.

కాగా, ఎయిర్ మార్షల్ నగేష్ కపూర్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుంచి గ్రాడ్యుయేషన్ పొందారు. 1985 డిసెంబర్‌లో ఆయన పాస్‌అవుట్ అయ్యారు. 1986 డిసెంబర్ 6న వైమానిక దళానికి చెందిన ఫ్లయింగ్ బ్రాంచ్ ఫైటర్ స్ట్రీమ్‌లో నియమితులయ్యారు. నిష్ణాతుడైన ఫైటర్ పైలట్, ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్, ఫైటర్ కంబాట్ లీడర్‌గా ఆయన గుర్తింపు పొందారు. మిగ్-21, మిగ్-29 విమానాలతో సహా పలు యుద్ధ విమానాలను నడిపారు.

మరోవైపు ఐఏఎఫ్‌లో 39 సంవత్సరాలకు పైగా సేవలందించిన ఎయిర్ మార్షల్ నగేష్ కపూర్ పలు ఉన్నత పదవులు చేపట్టారు. వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా నియామానికి ముందు సౌత్ వెస్ట్రన్ ఎయిర్ కమాండ్‌కు ఎయిర్ ఆ ఎ . ీ స ే ం ్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా ఆయన పనిచేశారు. 2008లో వాయు సేన పతకం, 2022లో అతి విశిష్ట సేవా పతకం, 2025లో పరమ విశిష్ట సేవా పతకం, సర్వోత్తమ్ యుద్ధ సేవా పతకంతో పాటు రాష్ట్రపతి అవార్డులు కూడా ఆయనకు లభించాయి.

# ఆర్టీసీ ప్రమాదాలు జీరో స్థాయికి తీసుకొస్తాం : టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి

హైదరాబాద్, జనవరి 1: రోడ్ సేఫ్టీ మంత్ జనవరి 1న (ఈ రోజే) ప్రారంభించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సంకల్పం తీసుకున్నారని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు.

అందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండీ నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ ఆర్టీసీ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం ప్రారంభిస్తుందన్నారు.

ఆర్టీసీ ప్రతి రోజు 10 వేల బస్సులు నడుపుతుందన్నారు. 60 లక్షల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుంది. 39 వేల మంది ఆర్టీసీ, 6 వేల మంది తాత్కాలిక సిబ్బంది పని చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం 600 ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు తగ్గించడానికి ప్రతి డిపోలో డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం , బ్రీత్ అనలైజర్ టెస్టులు చేయడం జరుగుతుందన్నారు ఎండీ నాగిరెడ్డి.

ప్రతీ సంవత్సరం రూ.80 కోట్లు ప్రమాద బీమా.. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలు శాశ్వత వికలాంగులు అయిన వారి కుటుంబాలు జీవితాంతం ఇబ్బందులు పడుతున్నాయి. ప్రతీ సంవత్సరం రూ.80 కోట్లు ప్రమాద బీమా చెల్లించడం జరుగుతుంది.

ప్రమాదాలు డిపో స్థాయిలోనే పరిష్కారం చేస్తున్నాం. ఆర్టీసీ ప్రమాదాలు జీరో స్థాయికి తీసుకొస్తామని ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు.

రోడ్డు భద్రత మనకి జీవనాడి..ఆర్టీసీలో లక్ష కిలోమీటర్లకు 0.07 శాతం మాత్రమే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

# కేసీఆర్ హయాంలో తెలంగాణకు తీరని అన్యాయం.. సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 1:సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు సంకుచిత స్వభావమని విమర్శించారు. ఇవాళ(గురువారం) తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు.

# బిల్లులు వెంటనే విడుదల చేయాలి: ఎంపీ రఘునందన్



సిద్దిపేట, జనవరి1 : పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. ఇవాళ (గురువారం) అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్ లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ప్లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు ఎంపీ రఘునందన్ రావు.

మహాత్మాగాంధీ కళలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్ ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు.

మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశించారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు - మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# విజ్ఞాన వివేక సంపన్నులు - అంతర్ముఖులు !

## (02 జనవరి "ప్రపంచ అంతర్ముఖుల దినం" సందర్భంగా)

"అంతర్ముఖులు లేదా ఇంట్రావర్ట్స్" అనే పదాన్ని నేటి పౌర సమాజం కొంత చులకన, హేళన, తక్కువ దృష్టి, మాట్లాడడానికి భయపడే వారని ఆక్షేపణ దృష్టి అపార్థం చూసుకోవడం చూస్తున్నాం. గలగల మాట్లాడే వారందరూ మంచి వారు కారు, తక్కువగా మాట్లాడే వారు సమర్థులు కారు. పౌర సమాజంలో 25 – 40 శాతం వరకు ప్రజలు అంతర్ముఖులుగానే జీవితాలను గడుపుతున్నట్లు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్ముఖుల్లో ప్రముఖ శాస్త్రవేత్తలు, తత్వవేత్తలు, కళాకారులు, ఆలోచనాపరులు అనేకులు ఉన్నారని మరువరాదు. అంతర్ముఖులతో మాటకలిపితే వారి శక్తిసామర్థ్యాలు అవగతం అవుతాయని తెలుసు కోవాలి. సాధారణంగా బహిర్ముఖులు లేదా ఎక్స్ట్రవర్ట్స్ దృష్టిలో అంతర్ముఖులు చులకనగా చూడబడతారు.

అంతర్ముఖుల విలక్షణ సుగుణాలు:

నిజానికి అంతర్ముఖుల తెలివి తేటలు, గొప్ప లక్షణాలు, మేధో వికాసం, శక్తి సామర్థ్యాలు అపారంగా ఉంటూ, అద్భుతాలను సృష్టిస్తు ఉంటారు. అవసరమైతే తప్ప మాట్లాడని వారు, మొహమాట పడే వారు, వినడానికి ఆసక్తి చూపే వారు, ఒంటరిగా ఉండడానికి ఇష్టపడే వారు, ఇతరులతో గడపడానికి ఆసక్తి చూపని వారు, పార్టీలకు దూరంగా ఉండే ప్రయత్నాలు చేసే వారు అంతర్ముఖులుగా పేర్కొనబడతారు. అంతర్ముఖులు తక్కువగా మాట్లాడుతూ, ఓపికగా వినడానికి ఇష్టపడుతూ, సోషల్ మీడియాల్లో చురుగ్గా ఉంటూ, చుట్టు పక్కల నిశితంగా పరిశీలిస్తూ, మంచి స్నేహితులుగా ఉంటారు. నలుగురిలో ఉన్నపుడు నిశ్శబ్దంగా ఉండే వీరు నోరు జారే సందర్భాలు చాలా తక్కువ. వీరు నమ్మకమైన కొద్ది వ్యక్తులతోనే స్నేహం చేస్తారు. వీరు మంచి నాయకత్వ లక్షణాలను కలిగి, ఒత్తిడిలో సహితం సరైన నిర్ణయాలు తీసుకునే గుణాన్ని కలిగి ఉంటారు.

అంతర్ముఖులు అసాధ్యులు:

అంతర్ముఖులు అంటే సిగ్గు పడేవారు లేదా అందరికీ దూరంగా ఉండేవారట అని మాత్రం కాదని వారి లోపల నిగూఢమైన శక్తి అపారంగా ఉంటుందని పౌర సమాజం గుర్తించాలని ప్రచారం చేయడానికి 2011 నుంచి ప్రతి ఏట 02 జనవరిన "ప్రపంచ అంతర్ముఖుల దినం లేదా వరల్డ్ ఇంట్రొవర్ట్ డే" పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. 2026 ప్రపంచ అంతర్ముఖుల దినోత్సవం ఇతివృత్తంగా "నిశ్శబ్ద శక్తి - సంతోష సృష్టి" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నిశ్శబ్దాన్ని కోరుకునే అంతర్ముఖులకు సృజనశీలత, లోతైన విషయ పరిజ్ఞానం, ఒత్తిడిని తట్టుకుంటూ సమస్యల సాధనకు కృషి చేయడం లాంటి ప్రత్యేక లక్షణాలు అంతర్ముఖులకు స్వంతం అని ఆ వర్గం వారిని గుర్తించడం, ప్రోత్సహించడం, వారితో స్నేహం చేయడం లాంటి అంశాలను ప్రచారం చేయడానికి ప్రపంచ అంతర్ముఖుల దినం వేదికలు ఉపయోగపడతాయి.

ప్రపంచ ప్రఖ్యాత అంతర్ముఖులు:

అంతర్ముఖుల జాబితాలో ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజాలు అనేకులు ఉన్నారు. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, మేడమ్ క్యూరీ, చార్లెస్ డార్విన్, సర్ ఐజాక్ న్యూటన్‌లతో పాటు ఫేస్‌బుక్ వ్యవస్థాపకులు మార్క్ జుకెర్‌బర్గ్, భారత పితామహులు మహాత్మా గాంధీ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్, అత్యంతసంపన్న వ్యాపారవేత్తలు వారెన్ బఫెట్, ఎలాన్ మస్క్, లారీ పేజ్‌లు, బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు మైఖేల్ జోర్డన్, సినీ దర్శకులు స్టీవ్ స్పిల్బర్గ్, అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్, బరాక్ ఒబామా మొదలగు వారందరూ ఉండడం గమనించదగిన అంశంగా చూడాలి.

అంతర్ముఖులను ఎగతాళిగా చూస్తే మనం త(ప)ప్పులో కాలు వేసినట్లే. వారిలోని విలక్షణ లక్షణాలను గుర్తించి, వారితో స్నేహం చేసి మన విజ్ఞానాన వివేకాలను పెంచుకుందాం, అంతర్ముఖుల అభిప్రాయాలకు పట్టం కడదాం.

– ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# దీర్ఘకాలిక వృద్ధిని కొనసాగించడానికి బహుళ రంగాల్లో మిషన్-మోడ్ సంస్కరణలు చేపట్టాలని పిలుపు

న్యూ ఢిల్లీ, జనవరి 1:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ఉదయం నీతి ఆయోగ్ సమావేశంలో భాగంగా ప్రముఖ ఆర్థికవేత్తలు, నిపుణుల బృందంతో సమావేశమయ్యారు. 'ఆత్మ నిర్భరత-నిర్మాణాత్మక పరివర్తన: వికసిత్ భారత్ కోసం కార్యాచరణ ప్రణాళిక' అనే ఇతివృత్తంతో ఈ సమావేశం జరిగింది.

సభను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి... 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ సాధించే ప్రయాణానికి సంబంధించిన కీలక అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. వికసిత్ భారత్‌ను ఒక జాతీయ ఆకాంక్షగా అభివర్ణిస్తూ... 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ సాధించాలనే దార్శనికత ప్రభుత్వ విధానాలను దాటి ఒక నిజమైన ప్రజా ఆకాంక్షగా మారిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. విద్య, వినియోగం, ప్రపంచ వ్యాప్తంగా రాకపోకల తీరులో వస్తున్న మార్పుల్లో ఈ పరివర్తన స్పష్టంగా కనిపిస్తోందని శ్రీ మోదీ తెలిపారు. పెరుగుతున్న ఆకాంక్షలు గల సమాజ అవసరాలను తీర్చడానికి మెరుగైన సంస్థాగత సామర్థ్యం, చురుకైన మౌలిక సదుపాయాల ప్రణాళిక అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రపంచస్థాయి సామర్థ్యాన్ని పెంపొందించడానికి, ప్రపంచంతో ఏకీకరణను సాధించడానికి మిషన్-మోడ్ సంస్కరణల ఆవశ్యకతను ప్రధానమంత్రి స్పష్టం చేశారు. దీర్ఘకాలిక వృద్ధిని కొనసాగించడం కోసం వివిధ రంగాల్లో మిషన్-మోడ్ సంస్కరణలు చేపట్టాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. భారత విధాన రూపకల్పన, బడ్జెట్ కేటాయింపులు 2047 నాటి దార్శనికతకు అనుగుణంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ శ్రామిక శక్తికి, అంతర్జాతీయ మార్కెట్లకు కీలక కేంద్రంగా భారత్‌ను నిలపాల్సిన అవసరాన్నీ ఆయన ప్రస్తావించారు.

ఈ చర్చల సందర్భంగా ఆర్థికవేత్తలు తయారీ, సేవా రంగాల్లో ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంపొందించే వ్యూహాలను గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కుటుంబాల స్థాయిలో పొదుపును పెంచడం, బలమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా నిర్మాణాత్మక పరివర్తనను వేగవంతం చేయడంపై చర్చలు ప్రధానంగా దృష్టి సారించాయి. వివిధ రంగాల ఉత్పాదకతను పెంచడంలో కృత్రిమ మేధస్సు పాత్రను, భారత డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల నిరంతర మెరుగుదలనూ వారు చర్చించారు.

2025లో రంగాలవారీగా జరిగిన అపూర్వ సంస్కరణలను చర్చించిన ఆర్థికవేత్తలు... రాబోయే సంవత్సరంలో వాటిని మరింత పటిష్ఠం చేయడం ద్వారా భారత్ తన పునాదులను బలోపేతం చేసుకుని, కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

శ్రీ శంకర్ ఆచార్య, శ్రీ అశోక్ కె భట్టాచార్య, శ్రీ ఎన్ ఆర్ భానుమూర్తి, శ్రీమతి అమితా బాత్రా, శ్రీ జనమేజయ సిన్హా, శ్రీ అమిత్ చంద్ర, శ్రీమతి రజనీ సిన్హా, శ్రీ దినేష్ కనబర్, శ్రీ బసంత ప్రధాన్, శ్రీ మదన్ సబ్నవిస్, శ్రీమతి ఆశిమా గోయల్, శ్రీ ధర్మకృతి జోషి, శ్రీ ఉమాకాంత్ దాస్, శ్రీ పినాకి చక్రవర్తి, శ్రీ ఇంద్రనీల్ సేన్ గుప్తా, శ్రీ సమీరన్ చక్రవర్తి, శ్రీ అభిమాన్ దాస్, శ్రీ రాహుల్ బజోరియా, శ్రీమతి మోనికా హాలన్, శ్రీ సిద్ధార్థ సన్యాల్ సహా పలువురు ప్రముఖ ఆర్థికవేత్తలు, నిపుణులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.

# మహానందిశ్వరుని సన్నిధిలో..

నంద్యాల, జనవరి 1: నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ఉన్న మహానందీస్వరిని సన్నిధిలో ఫారెస్ట్ కన్జర్వేటర్ విజయకుమార్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం భక్తులతో కిటకిటలాడుతుంది. శ్రీ మహానందీశ్వర శ్రీ కామేశ్వరి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అధికారి శశిధర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు చేపట్టారు. అభిషేక మండపంలో వేద పండితులు రవిశంకర్ అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రేంజర్ నాజీర్ జా, చలమ రేంజర్ ఉదయ్ దీవ్, మహానంది, డిఆర్ఓ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన ఉండాలి



మచిలీపట్నం, జనవరి 1: జిల్లాలో ప్రమాదాలు నివారించేందుకు రహదారి భద్రతపై ప్రజలందరికీ విస్తృతంగా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ఇందుకోసం రవాణా శాఖ అధికా రులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజల్లో విస్తృతంగా రహదారి భద్రతపై చైతన్యం తీసుకొని వచ్చి రహదారి ప్రమాదాలను నివారించాలన్నారు. వాహనాలు నడపడంలో శిక్షణతో భద్రత లభిస్తుందని, అలాగే సాంకేతికత ద్వారా పరివర్తన చెందాలన్నారు. ఇందులో ముఖ్యంగా వాహనాల డీలర్లను, లారీ యజమానుల సంఘాలను, డ్రైవర్ శిక్షణ కేంద్రాలను భాగస్వాములు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు, డీపీ టీవో వెంకటేశ్వర్లు, ఎంవీఐలు సిద్దిక్, నాని, నారాయణస్వామి, సంగీతరావు ఏఎంవీఐ సోనీ ప్రియా తదితర రవాణాశాఖ సిబ్బంది పాల్గొ న్నారు.

# ఇంగ్లీషుతో సహా 22 భారతీయ భాషల్లో 43 మంది యువ రచయితల ఎంపిక

న్యూ ఢిల్లీ, జనవరి 1:విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ బుక్ ట్రస్టు, ఇండియా అమలు చేసిన యువ రచయితలకు మార్గదర్శకత్వం అందించే ప్రధానమంత్రి పథకం (పీఎం-యువ 3.0) ఫలితాలు ఎన్‌బీటీ-ఇండియా వెబ్‌సైట్లో విడుదలయ్యాయి. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020కు అనుగుణంగా.. తమ రచనలు, ఆలోచనలతో దేశ నిర్మాణానికి సహకారం అందించేలా యువ రచయితలను ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యం.

దేశవ్యాప్తంగా నిర్వహించిన పోటీల ద్వారా 30 ఏళ్లు లోపు వయసున్న 43 మంది యువ రచయితల పుస్తక ప్రతిపాదనలను ఈ సంచికలో ఎంపిక చేశారు. ఇంగ్లీషుతో సహా 22 భారతీయ భాషల్లో ఈ పోటీలను నిర్వహించారు. అవి అస్సామీస్, బెంగాలీ, బోడో, డోగ్రీ, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, మలయాళం, మణిపురి, మరాఠీ, మైథిలీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, సంస్కృతం, సంతాలీ, సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ. దేశవ్యాప్తంగా సమగ్ర సాహిత్యాభివృద్ధిని ప్రోత్సహించాలన్న ఈ పథకం లక్ష్యాన్ని ఈ విస్తృత భాషా భాగస్వామ్యం తెలియజేస్తుంది. ఎంపికైన 43 మంది రచయితల్లో 19 మంది మహిళలు, 24 మంది పురుషులు ఉన్నారు.

ఎంపిక చేసిన ప్రతిపాదనలను ప్రముఖ విద్యావేత్తల మార్గదర్శకత్వంలో ఆరు నెలల వ్యవధిలో పుస్తకాలుగా అభివృద్ధి చేయాలి. ఎంపికైన రచయితకు నెలకు రూ.50,000 చొప్పున ఉపకార వేతనం లభిస్తుంది. ప్రచురితమైన వారి పుస్తకానికి 10 శాతం జీవితకాలం రాయల్టీ లభిస్తుంది.

పీఎం-యువ 3.0 ఇతివృత్తాలు: దేశ నిర్మాణానికి భారతీయ సంతతి అందిస్తున్న సహకారం, భారతీయ విజ్ఞాన వ్యవస్థ, ఆధునిక భారత నిర్మాతలు (1950-2025). చరిత్ర, సంస్కృతి, సైన్సు, ఫిలాసఫీ, పాలన, సామాజిక సంస్కరణ, అంతర్జాతీయంగా భారత భాగస్వామ్యం ద్వారా దేశం గతాన్ని, ప్రస్తుతాన్ని, భవిష్యత్తును ఈ నాన్-ఫిక్షన్ రచనలు ప్రతిబింబిస్తాయి.

త్వరలో నిర్వహించబోయే న్యూఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్ (2026 జనవరి 10-18)లో ఎంపికైన రచయితలతో జాతీయ శిబిరాన్ని నిర్వహిస్తారు. పీఎం-యువ 3.0 ద్వారా తొలిసారిగా రూపొందించే పుస్తకాలను వచ్చే ఏడాది ప్రచురిస్తారు. దేశ విదేశాల్లో భారతీయ సాహిత్యానికి, ఆలోచనలకు ప్రాతినిధ్యం వహించేలా కొత్త తరం రచయితలను ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యం.

# ఎమ్మెల్యే కార్యాలయంలో వేడుకలు



అమరావతి, జనవరి 1:అవనిగడ్డలోని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్‌లకు అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ, ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్‌డీఈఈ బీహెచ్‌డీ ప్రసన్న, ఏఈఈలు భోగాది జగత్, కిషోర్ బాబు, ఇరిగేషన్ శాఖ డీఈఈ బీబీఎస్ గణపతి, ఏఈఈలు విన్నకోట రామ్ కుమార్, పొన్నూరు రవితేజ, దోవారి విజయ్ కుమార్, తానేటి ప్రసాద్, పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్స్ డీఈఈ మోహన్, ఏఈఈ భరద్వాజ, ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ కే.హనుమంతరావు, డిపో అధికారులు, కోడూరు ఎస్ఐ చాణక్య, ఏఓ కే.మురళీ కృష్ణ, సిబ్బంది, ఘంటసాల ఎంపీడీఓ డీ.సుబ్బారావు, సిబ్బంది, కోడూరు ఇన్‌చార్జి తహసీల్దార్ జే.సౌజన్య కిరణ్మయి, సిబ్బంది, కోడూరు ఎంఈఓ టీవీఎం రామదాసు, నాగాయలంక ఎంపీడీఓ చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఏలూరు, జనవరి 1: నూతన సంవత్సర సందర్భంగ జిల్లా జేఏసీ చైర్మన్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ వెట్రీసెల్విని కలిసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అసోసియేషన్ డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడని కలిసి వారి చేతుల మీదగా రెవెన్యూ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావుని మర్యాపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

కార్యక్రమములో జిల్లా కార్యదర్శి ఏ.ప్రమోద్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ జి. విజయకుమార్ రాజు, వైస్ ప్రెసిడెంట్లు కె.చల్లాన్ దొర, కె.రవి చంద్రరావు, పి.మాధవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీహెచ్. యశ్వంత్, జాయింట్ సెక్రెటరీ నాజీమ బేగం, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ నాయక్, సెక్రెటరీ బాలరామ కృష్ణ, డివిజన్ సెక్రెటరీ కృష్ణ స్వామి, సెక్రెటరీ శివ పాల్గొన్నారు.

# రెండేళ్లలో తిరోగమనం వైపు రాష్ట్రం

## -క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప.. పరిస్థితులు మారడం లేదు!



హైదరాబాద్, జనవరి 1:తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రోజు తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కేటీఆర్ ఆవిష్కరించారు.

అనంతరం కేటీఆర్ తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు.

గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి "ఇది నా జెండా"అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు.

### తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం మాత్రం శాశ్వతం..

2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు.

### ఒక వైపు పోరాటం.. మరోవైపు పటిష్ఠమైన సంస్థాగత నిర్మాణం

ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వా దం, దైవ ఆశీర్వాదం ఉన్నంత కాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చే స్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని పిలుపునిచ్చా రు.

# బహుళ మాధ్యమ భారీ సంగీత ప్రదర్శన 'నమోత్సవ్' ను వీక్షించిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు

న్యూ ఢిల్లీ, జనవరి 1:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీవితం ఆధారంగా రూపొందించిన బహుళ మాధ్యమ భారీ సంగీత ప్రదర్శన 'నమోత్సవ్' ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు వీక్షించారు.

అహ్మదాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవితం, ఆలోచనలు, దేశ నిర్మాణ ప్రయాణాన్ని 150 మంది కళాకారులు స్ఫూర్తిదాయకంగా ప్రదర్శించారు.

**గిఫ్ట్ సిటీని కూడా సందర్శించిన శ్రీ సంజయ్ జాజు**

బహుళ మాధ్యమ భారీ సంగీత ప్రదర్శన 'నమోత్సవ్' మూడవ రోజు కార్యక్రమం గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ సమక్షంలో జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితం, ఆలోచనలు, పని సంస్కృతి, దేశం పట్ల ఆయనకున్న బలమైన నిబద్ధతను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ ప్రదర్శనను నిర్వహించారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజుతో పాటు గుజరాత్ క్యాబినెట్ మంత్రులు పలువురు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ బృహత్తర సాంస్కృతిక కార్యక్రమం అహ్మదాబాద్‌లోని ఘుమాలో ఉన్న సంస్కార్ ధామ్‌లో జరిగింది. ప్రధాన మంత్రి మోదీ ప్రయాణంలో వివిధ దశలను - వడ్నగర్ వీధుల్లోని ఆయన బాల్యం మొదలుకొని భారత ప్రధాన మంత్రిగా ఎదిగే వరకు సంగీతం, నృత్యం, నాటకం మొదలైన బహుళ కళారూపాల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పబ్లికేషన్స్ డివిజన్, సీబీసీ ఏర్పాటు చేసిన పుస్తక విక్రయశాలలను శ్రీ సంజయ్ జాజు సందర్శించారు.

సంస్కార్ ధామ్ క్యాంపస్‌ను కూడా శ్రీ సంజయ్ జాజు సందర్శించారు. అక్కడి విద్యా విధానాలు, సదుపాయాలు, అలాగే డిజైన్ థింకింగ్ వంటి వినూత్న భావనలు, కార్యక్రమానికి చేసిన ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు.

శ్రీ సంజయ్ జాజు అంతకుముందు గాంధీనగర్‌లోని గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ (గిఫ్ట్ సిటీ)ని సందర్శించారు. గిఫ్ట్ సిటీ అధికారులు దాని పనితీరు, సౌకర్యాలు, అది అందించే ప్రయోజనాల గురించి ఆయనకు వివరించారు. శ్రీ సంజయ్ జాజు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, యుటిలిటీ టన్నెల్‌ను కూడా సందర్శించి, వాటి కార్యకలాపాల గురించి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్శన సమయంలో, శ్రీ సంజయ్ జాజు ఈ సందర్భంగా ఐఎఫ్ఎస్‌సీఏ చైర్మన్ శ్రీ కె. రాజారామన్ ను కూడా కలిశారు. గిఫ్ట్ సిటీ, ఐఎఫ్ఎస్‌సీ కార్యకలాపాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించారు.

పీఐబీ అహ్మదాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ ప్రశాంత్ పాత్రాబే, పీఐబీ, ఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సునీల్ కుమార్ తివారీ కూడా హాజరయ్యారు.

# 'జేఎస్‌జేబీ' పురస్కార ప్రక్రియపై జలశక్తి మంత్రిత్వ శాఖ వివరణ.. తప్పుదోవ పట్టించే సమాచారంపై ఖండన

న్యూ ఢిల్లీ, జనవరి 1:దేశంలో జల సంరక్షణను ప్రజా ఉద్యమంగా మలచే దిశగా కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ 2024 సెప్టెంబరు 6న 'జల్ సంచయ్ జన్ భాగీదారీ' (జేఎస్‌జేబీ) పేరిట ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. జల పునఃపూరణ కోసం స్వల్ప వ్యయంతో కృత్రిమ వ్యవస్థల నిర్మాణానికి ప్రజలు, ప్రైవేటు భాగస్వాములను ఒకే వేదికపైకి తెచ్చే ఏకోన్ముఖ విధానాన్ని 'జేఎస్‌జేబీ' అనుసరిస్తుంది. ఈ మేరకు పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ సాంకేతికత-సంప్రదాయ పద్ధతుల సమ్మేళనంతో తన కార్యాచరణను అమలు చేస్తుంది. ఇందుకోసం విరాళాల సేకరణ సహా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌రెగా), జిల్లా ఖనిజ నిధి, కాంపా నిధులు, కార్పొరేట్ సామాజిక బాధ్యత, సామాజిక భాగస్వామ్యం, శ్రమదానం వంటి పద్ధతులను ప్రోత్సహిస్తుంది. తద్వారా భవనాల పైకప్పు వర్షపు నీటి సమీకరణ వ్యవస్థలు, ఇంకుడు గుంటలు, వట్టిపోయిన బోరుబావుల పునరుద్ధరణ వంటి కార్యకలాపాలు చేపడుతుంది. అందువల్ల, ఇది క్షేత్రస్థాయి పథకం కాగా, దీనికింద కార్యాచరణలో స్థానిక పాలన సంస్థలు కీలకపాత్ర పోషిస్తాయి.

ఈ కార్యక్రమాలను జీఐఎస్ సమన్వయ వ్యవస్థలు, జియో ట్యాగ్ ఛాయాచిత్రాలు, ఆర్థిక వివరాలు ప్రాతిపదికగా ప్రతి జల పునఃపూరణ నిర్మాణ పనులను ఆన్‌లైన్ వేదిక 'జేఎన్‌జేబీ డాష్‌బోర్డు' ద్వారా పర్యవేక్షిస్తారు. జిల్లాల నుంచి అందే వివరాలన్నీ ఆయా జిల్లాల అధికారుల తోపాటు మంత్రిత్వ శాఖ బహుళ స్థాయి పరిశీలనలకు లోబడి ఉంటాయి. అలాగే నాణ్యత, ప్రామాణికత నిర్ధారణ కోసం కనీసం ఒక శాతం పనులను స్వతంత్రంగా క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవచ్చు. అయితే, అవతవకలు చోటు చేసుకోకుండా చూడటం కోసం మిగిలిన 99 శాతం పనులను 'జేఎస్‌జేబీ' ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఈ విధంగా ధ్రుకీకృత సమాచారం ప్రాతిపదికన జలశక్తి మంత్రిత్వశాఖ 2025 నవంబరు 18న విజ్ఞాన్ భవన్‌లో తొలి 'జేఎన్‌జేబీ' అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించింది. తద్వారా జిల్లాలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, వ్యక్తిగత విరాళ ప్రదాతలు, పారిశ్రామిక సంఘాల ఆదర్శప్రాయ జల సంరక్షణ కృషికి గుర్తింపునిస్తుంది. ఈ పురస్కారం కింద లభించే ప్రోత్సాహక నగదు బహుమతిని తిరిగి జల సంరక్షణ కార్యకలాపాల కోసమే వెచ్చిస్తూ, కార్యక్రమ లక్ష్యాల దిశగా మరింత కృషిని కొనసాగించాలి.

అయితే, ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ ద్వారా రూపొందించిన ఆహ్వాన పత్రికలు, నకిలీ చిత్రాలను కొన్ని సామాజిక మాధ్యమ వేదికలలో అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ విధంగానే చిన్న గోతులు తవ్వి, వాటిని పెద్ద నీటి వనరులుగా చిత్రీకరించి కూడా అవార్డు పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటిలో కొన్ని పోస్టులు 'క్యాచ్ ది రెయిన్' (సీటీఆర్) పోర్టల్ నుంచి స్క్రీన్ షాట్లు తీసి, పాత-సంబంధం లేని చిత్రాలను జోడించి కూడా పంపినట్లు తేలింది. దీంతో ఇటువంటి మోసపూరిత పద్ధతుల ద్వారానే అవార్డుకు విజేతలను ఎంపిక చేసినట్లు కథనాలు వస్తున్నాయి. కానీ, ఇవన్నీ ఆరోపణలు మాత్రమేనని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని మంత్రిత్వశాఖ పేర్కొంది. కానీ, పురస్కారం కోసం ఎంపిక ప్రక్రియ పూర్తిగా డ్యాష్‌బోర్డులోని సమాచారం ప్రాతిపదికన మాత్రమే సాగుతుందని స్పష్టం చేసింది.

వాస్తవానికి 'సీటీఆర్' పోర్టల్ పూర్తి ప్రత్యేక వేదిక కాబట్టి, అక్కడ పోస్ట్ చేసిన చిత్రాలను అవార్డు ఎంపిక ప్రక్రియలో పరిగణనలోకి తీసుకోబోమని తెలిపింది. ఈ పోర్టల్‌లో కృత్రిమ మేధ ఆధారిత లేదా మోసపూరిత చిత్రాలు పోస్ట్ అయినప్పటికీ, సంబంధిత జిల్లాలు వాటిని ధ్రువీకరిస్తాయి కనుక, 'జేఎస్‌జేబీ' ఎంపిక ప్రక్రియపై అవి ఎలాంటి ప్రభావం చూపబోవని పేర్కొంది. ఆ మేరకు అనుమానాస్పద ఛాయాచిత్రాలు 'సీటీఆర్' పోర్టల్ నుంచి తీసి, పంపినట్లు తెలుపుతూ అవార్డు ప్రక్రియలో వాటిని పరిగణనలోకి తీసుకోలేదని జిల్లా పాలన సంస్థలు కూడా స్పష్టం చేశాయి. అంతేగాక సామాజిక మాధ్యమాలలో ప్రచారంలోగల చిత్రాల వాస్తవికతను నేషనల్ వాటర్ మిషన్ పూర్తిగా పరిశీలించి, అవి 'జేఎస్‌జేబీ' పనులకు సంబంధించినవి కాదని ధ్రువీకరించింది.

అందువల్ల, అవార్డులకు ఎంపికలో చిత్రాల తారుమారు లేదా దుర్వినియోగం వంటి వాదనలను జలశక్తి మంత్రిత్వ శాఖ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఇలాంటి సమాచారం ప్రజలను తప్పుదోవ పట్టించడం తోపాటు ఫీల్డ్ ఆఫీసర్లు, సామాజిక కార్యకర్తల నైతికతను దెబ్బతీస్తుంది. ముఖ్యంగా దేశ జల భద్రతకు ఉద్దేశించిన కీలక జాతీయ కృషిని నీరుగారుస్తుందని స్పష్టం చేసింది. పారదర్శకత, జవాబుదారీతనం, ఆయా పనుల కఠిన ధ్రువీకరణ ప్రక్రియల అమలు సహా అక్రమాలను గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉన్నామని జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

# సత్ప్రవర్తనతో మెలిగితే రౌడీ షీట్స్ ఎత్తేస్తాం..

**-మున్ముందు కూడ రౌడీషీట్స్ తొలగిస్తాం**
**-చట్ట వ్యతిరేక చర్యలను సహించం**
**-మంచి జీవితం గడిపే వారికి అండగా నిలుస్తాం**
**-రౌడీ షీటర్ల కదలికలపై కన్నేస్తాం**
**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రత్ సింగ్**

వరంగల్, జనవరి 1:ఎలాంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో జీవితం కొనసాగిస్తే రౌడీ షీట్ నుండి పేర్లను తోలగిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రకటించారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్ట ప్రకారం నడుచుకొంటామని తెగేసి చెప్పారు. ప్రజలంతా ప్రశాంత జీవితం గడిపే పరిస్థితులను కల్పించడమే పోలీసుల లక్ష్యం, బాధ్యత అని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు.

నూతన సంవత్సరం వేళ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్లతో పాటు కేడీలు, అనుమానితులపై ఉన్న షీట్లను తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వు పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా రౌడీ షీటర్లతో పాటు కేడీలు, అనుమానితులకు అందజేశారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లతో పాటు, కేడీలు, అనుమానితుల సుదీర్ఘ కాలంగా జాబితాలో వున్న పేర్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు.

ఇందులో భాగంగా వృద్ధాప్యంతో పాటు, సత్ ప్రవర్తనతో జీవితాలను గడుపుతున్నట్లుగా ఉన్నతాధికారులు సమిక్షించి రౌడీ షీట్స్ తొలగించాలని సిఫార్సు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గుర్తించబడిన 19మందిలో ఐదుగురు రౌడీ షీటర్లు,




12మంది అనుమానితులు, ఒక కెడీ, మరో డిసిని సంబంధిత పోలీస్ షీట్ల పేర్లను తొలగిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు అందజేశారు. ప్రస్తుతం ఎలాంటి జీవితాన్ని గడుపుతున్నారని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నేరుగా రౌడీ షీటర్లను అడిగి తెలుసుకున్నారు. ఏ పరిస్థితుల్లో రౌడీయిజానికి పాల్పడ్డా, ఇక నుండైనా కుటుంబ సభ్యుల కోసమైనా ప్రశాంత జీవనం గడపాలని సూచించారు.

గీత దాటినా హద్దు మీరినా చూస్తూ ఊరుకోబోమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వార్నింగ్ ఇచ్చారు. రౌడీ షీట్స్ ఎత్తేశారని ఇక ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తామంటే కుదరదని తెగేసి చెప్పారు. ఇక నుండి నిరంతరం నిఘా ఉంటుందని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడటం కారణంగానే మీపై పోలీస్ స్టేషన్లలో రౌడీషీట్లను తెరవడం జరిగిందన్నారు. ప్రస్తుతం మీ ప్రవర్తన బాగుందని విచారించిన అనంతరం మీపై ఉన్న రౌడీ షీట్లను తోలగించడం జరిగిందన్నారు.

ఇదే రీతిలో భవిష్యత్తులో ఎలాంటి సంఘ వ్యతిరేక, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా మీ వృత్తులను కొనసాగిస్తూ ప్రశాంత జీవితాన్ని గడుపుతారనే నమ్మకంతోనే రౌడీ షీట్స్ తొలగించామని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో ఇదే రీతిలో మున్ముందు సత్ప్రవర్తనతో మెలిగే రౌడీషీటర్ల పై ఉన్న షీట్లను తొలగిస్తామని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీ రవి, ఏసీపీ డేవిడ్‌రాజు, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, సంజీవ్, మల్లయ్యలు పాల్గొన్నారు

# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ఏపి సీఎం చంద్రబాబునాయుడు

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

అమరావతి, జనవరి 1: నూతన సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా ముందుకు వెళుతున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ టీడీపీ కార్యాలయం ప్రజా వేదికలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికార, అనధికార ప్రముఖులు ఎమ్మెల్యే రాము సుఖద దంపతులకు పూల మొక్కలు, నోట్ పుస్తకాలు అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముందుగా రాజేంద్రనగర్‌లోని స్వగృహంలో దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియచేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా, క్రైస్తవ మత పెద్దలు, మైనార్టీ మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా వేదికలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అభిమానులు పార్టీ నాయకులకు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర భారీ కేక్ లను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము కట్ చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా దివ్యాంగ చిన్నారులు ఎమ్మెల్యే రాము దంపతులకు ప్రత్యేకంగా రూపొందించిన బహుమతులను అందించారు. వారితో కలిసి ఎమ్మెల్యే రాము దంపతులు న్యూ ఇయర్ కే కట్ చేశారు.

ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ మనోహర్, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మ సీనియర్ టీడీపీ నాయకులు పంద్రాజు సాంబయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాత్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పలువురు ప్రముఖులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఎమ్మెల్యే రాము దంపతులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన వారిలో ఉన్నారు.

# ప్రయాణికుల కోసం ఆధునిక సౌకర్యాలు

న్యూ ఢిల్లీ, జనవరి 1:అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా 1300కి పైగా స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తోంది.

మెరుగైన మౌలిక సదుపాయాలు, అందుబాటు, ఆధునిక సౌకర్యాల ద్వారా ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం స్థానిక అవసరాలకు ఆధారమైన విధానాన్ని అనుసరిస్తుంది. ఇది ప్రాంతీయ వృద్ధి, పర్యాటకం, సమర్థ రవాణాకు మద్దతునిస్తుంది.

ఈ పథకం కింద ఒడిశాలోని 59 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన స్టేషన్లలో బిమల్‌గఢ్ రైల్వే స్టేషన్ ఒకటి.

బిమల్‌గఢ్ స్టేషన్ ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో ఉంది. ఈ స్టేషన్ ప్రయాణికులు, సరుకుల రవాణా కోసం కీలకమైనది. పునరాభివృద్ధి ద్వారా స్టేషన్‌ను పరిశుభ్రంగా, సురక్షితంగా, ప్రయాణికులకు మరింత అనుకూలంగా ఉండేలా మారుస్తున్నారు.

ఈ పనులు ప్రధానంగా ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడంపై దృష్టి సారించాయి. మెరుగైన ముఖద్వా

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




ఏలూరు, జనవరి 1: నూతన సంవత్సర సందర్భంగ జిల్లా జేఏసీ చైర్మన్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ వెట్రీసెల్విని కలిసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అసోసియేషన్ డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడని కలిసి వారి చేతుల మీదగా రెవెన్యూ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావుని మర్యాపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

కార్యక్రమములో జిల్లా కార్యదర్శి ఏ.ప్రమోద్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ జి. విజయకుమార్ రాజు, వైస్ ప్రెసిడెంట్లు కె.చల్లాన్ దొర, కె.రవి చంద్రరావు, పి.మాధవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీహెచ్. యశ్వంత్, జాయింట్ సెక్రెటరీ నాజీమ బేగం, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ నాయక్, సెక్రెటరీ బాలరామ కృష్ణ, డివిజన్ సెక్రెటరీ కృష్ణ స్వామి, సెక్రెటరీ శివ పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

ఏలూరు,జనవరి 1: ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా నిర్దేశిత లక్ష్యాలను సాధించి ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ముందు వరసలో ఉంచేలా పనిచేద్దామని కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా అటవీశాఖాధికారి పీవీ. సందీప్ రెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వే శ్వరరావు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ని కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసి కట్టుగా పనిచేసి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తూ జిల్లాను అభివృద్ధిపథంలో నిలుపుదామన్నారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని , వాటిని అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. రు.ఎం. వి.రమణ, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, ఏపి ఈపీడిసిఎల్ ఎస్ఈ పీ.సాల్మన్ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, ఏపీ ఎంఐపి అధికారి ఎస్.రామ్మోహన్, నగర పాలక కమిషనర్ ఎ.భానుప్రతాప్, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమ లకేంద్రం జీఎం వెంకటరావు, డి. ఆర్. డి.ఎ పిడి అర్.విజయరాజు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, ఎల్‌డీఎండీ.నీలాద్రి, బీజీ కార్పొరేషన్ ఈడీ ఎన్. పుష్పలత, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆర్.నాగరాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు. చాలా మంది పూల బొకేల బదులు పేద విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఈశాన్య భారత్‌లో 60 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

న్యూ ఢిల్లీ, జనవరి 1:21వ శతాబ్దపు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను భారతీయ రైల్వే చేపడుతోంది. ఆధునిక రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించటం, రవాణాను మెరుగుపరుస్తూ, జాతీయ సమైక్యతను ఇవి మరింత దృఢంగా చేస్తున్నాయి. పెరుగుతున్న భారత్ ఇంజనీరింగ్ సామర్థ్యం, దీర్ఘకాలిక దార్శనికతను ప్రతిబింబిస్తూ హై-స్పీడ్ రైలు మార్గాలు, రవాణా కారిడార్ల నుంచి భౌగోళికంగా కష్టతరమైన ప్రాంతాల్లో అద్భుతమైన వంతెనలను భారతీయ రైల్వే నిర్మిస్తోంది.

ఉధంపూర్- శ్రీనగర్- బారాముల్లా రైలు మార్గం (యూఎస్‌బీఆర్‌ఎల్) అనేది అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టులలో ఒకటి. ఇది అధిక వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు. దీనికి జాతీయ ప్రాముఖ్యత కూడా ఉంది. హిమాలయ ప్రాంతం గుండా వెళ్లే ఈ 272 కిలోమీటర్ల మార్గాన్ని సుమారు రూ. 44,000 కోట్ల వ్యయంతో నిర్మించారు. ప్రపంచం లోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చి వంతెన అయిన చినాబ్ రైల్వే వంతెన ఈ ప్రాజెక్టులో భాగంగా ఉంది. ఐఫిల్ టవర్ కంటే ఎత్తైన ఈ వంతెన నదీ మట్టానికి 359 మీటర్ల పైన ఉంది. భూకంపాలు, బలమైన గాలులను తట్టుకునేలా రూపొందించిన ఈ ఉక్కు ఆర్చి వంతెన 1,315 మీటర్ల పొడవు కలిగి ఉంది.

అంజి రైల్వే వంతెనగా అంజి నదిపై నిర్మించిన భారతదేశపు మొట్టమొదటి కేబుల్ రైల్వే వంతెన కూడా ఈ ప్రాజెక్టులోనే ఉంది. ఈ ప్రాజెక్టులో 943 వంతెనలు, 36 సొరంగ (119 కిలోమీటర్ల పొడవు) మార్గాలు ఉన్నాయి. కాశ్మీర్ లోయకు అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ నిరంతర రైలు అనుసంధానతలను యూఎస్‌బీఆర్‌ఎల్ అందిస్తుంది. ఈ ప్రాంతంలో పర్యాటకం, రవాణా సౌకర్యాల కల్పన, ఆర్థిక కార్యకలాపాలను ఇది వేగవంతం చేస్తోంది. రైల్వేలు సాధించిన మరొక ప్రధాన విజయం తమిళనాడులోని కొత్త పాంబన్ రైల్వే వంతెన. భారతదేశపు మొట్టమొదటి వర్టికల్-లిఫ్ట్ సముద్ర వంతెన ఇది. మొత్తం 100 స్పాన్‌లను కలిగి ఉన్న ఈ 2.08 కిలోమీటర్ల పొడవైన వంతెనను సుమారు రూ. 550 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఇందులో ఒక ప్రధాన స్పాన్ 72.5 మీటర్ల ఉండగా మిగతా 99 స్పాన్‌లు ఒక్కొక్కటి 18.3 మీటర్లు ఉన్నాయి.

నిర్మాణ స్థిరత్వం ఉండేలా 101 పైల్ క్యాప్‌లు, 333 పైల్స్‌తో కూడిన బలమైన సబ్‌స్ట్రక్చర్ వ్యవస్థను ఈ వంతెన కలిగి ఉంది. బరువును సమర్థవంతంగా మోయడానికి వీలుగా ఈ వంతెనలో 99 అప్రోచ్ గర్డర్లు కూడా ఉన్నాయి. తీరప్రాంతంలోని బలమైన గాలుల, తీవ్ర సముద్ర వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా దీనిని నిర్మించారు. వంతెన ఎక్కువ రోజులు మన్నికగా ఉండేలా చూసుకునేందుకు ఇందులో తుప్పు పట్టకుండా నిరోధించే వ్యవస్థను ఉపయోగించారు. దీని ద్వారా వంతెన ఎటువంటి నిర్వహణ లేకుండా 38 ఏళ్లు, కనీస నిర్వహణతో 58 ఏళ్ల వరకు పనిచేస్తుంది.

ముఖ్యమైన పర్యాటక, పుణ్యక్షేత్రమైన రామేశ్వరానికి నిరంతర రైలు అనుసంధానాన్ని ఈ కొత్త వంతెన నిర్ధరిస్తుంది. అత్యున్నత రూపకల్పన, ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని తెలియజేసేలా ఈ కొత్త పాంబన్ రైల్వే వంతెన ప్రతిష్ఠాత్మకమైన 'స్టీల్ స్ట్రక్చర్స్ అండ్ మెటల్ బిల్డింగ్స్ అవార్డు 2024'ను దక్కించుకుంది.

ఈశాన్య ప్రాంతంలో కూడా భారతీయ రైల్వేలు గొప్ప పురోగతిని సాధించాయి. చాలా సంవత్సరాలుగా అనుసంధానత విషయంలో ఈ ప్రాంతం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంది. ఈశాన్య రాష్ట్రాల్లో 2014 సంవత్సరం నుంచి 1,679 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవైన రైల్వే పట్టాలు వేశారు. సుమారు 2,500 కంటే ఎక్కువ కిలోమీటర్ల రైల్వే మార్గం విద్యుదీకరణ పూర్తైంది. దాదాపు 470 కంటే ఎక్కువ రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు నిర్మాణమయ్యాయి. బైరబీ-సైరాంగ్ కొత్త రైల్వే మార్గం ఇప్పుడు పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల మొట్టమొదటిసారిగా రైల్వే నెట్‌వర్క్‌లో ఐజ్వాల్ చేరింది. జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమైన ఈశాన్య భారతంలోని నాలుగో రాష్ట్ర రాజధానిగా ఐజ్వాల్ నిలిచింది.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఈశాన్య ప్రాంతంలోని అరవై స్టేషన్లు పునరాభివృద్ధి అవుతున్నాయి. జిరిబామ్-ఇంఫాల్, డిమాపూర్-కోహిమా, సివోక్-రంగ్‌పో వంటి ప్రధాన ప్రాజెక్టులు కూడా స్థిరంగా పురోగమిస్తున్నాయి. దేశంలోని ఇతర ప్రాంతాలతో ఈశాన్య ప్రాంత సామాజిక, ఆర్థిక ఏకీకరణను ఈ ప్రాజెక్టులు మెరుగుపరుస్తున్నాయి.

బైరాబీ-సైరాంగ్ రైలు మార్గంలో 144వ వంతెన (కుతుబ్ మినార్ కంటే 42 మీటర్లు పొడవు ఎక్కువ)

ప్రత్యేక సరకు రవాణా కారిడార్ (డీఎఫ్‌సీ) ద్వారా ఈ రంగాన్ని భారతీయ రైల్వేలు మారుస్తున్నాయి. లూధియానా నుంచి సోన్‌నగర్ వరకు 1,337 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న తూర్పు ప్రత్యేక సరకు రవాణా కారిడార్ (ఈడీఎఫ్‌సీ) పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ టెర్మినల్‌ను దాద్రీతో అనుసంధానించే 1,506 పొడవైన పశ్చిమ ప్రత్యేక సరకు రవాణా కారిడార్‌లో 1,404 కిలోమీటర్లు అంటే 93.2 శాతం వరకు ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది.

ఈ రెండు కారిడార్లు కలిపి మొత్తం 2,843 కిలోమీటర్ల మేర ఉన్నాయి. ఇందులో 2,741 కిలోమీటర్లు అంటే సుమారు 96.4 శాతం మార్గం అందుబాటులోకి వచ్చింది. ప్రయాణికుల రైలు మార్గాల్లో రద్దీని ఈ ప్రత్యేక కారిడార్లు గణనీయంగా తగ్గిస్తున్నాయి. పరిశ్రమలు, ఓడరేవుల విశ్వసనీయతను పెంచుతూ రవాణా ఖర్చులు, సమయాన్ని ఇవి తగ్గిస్తున్నాయి. వేగవంతమైన ఆర్థిక వృద్ధికి తోడ్పడుతూ భారతదేశపు సరుకు రవాణా వ్యవస్థను ఈ డీఎఫ్‌సీలు బలోపేతం చేస్తున్నాయి. హై-స్పీడ్ రైల్వేల విషయంలో కూడా భారతీయ రైల్వేలు ముందుకు సాగుతున్నాయి. నేషనల్ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ ఎస్ఆర్‌సీఎల్) ముంబయి-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్వే ప్రాజెక్టును చేపడుతోంది.

# టీటీడీకి రూ.78 లక్షలు విలువైన ఔషధాలు విరాళం



తిరుపతి, జనవరి 1:ఆపద మొక్కులవాడు శ్రీ వేంకటేశ్వరస్వామికి వివిధ రూపేణా విరాళాలు వెల్లువెత్తుతున్నాయి . హైదరాబాద్ కు చెందిన త్రిశూల్ ఎంటర్ ప్రైజర్స్ సంస్థ అధినేతలు చక్రధర్, శివరంజని అనే భక్తులు గురువారం టీటీడీకి రూ.78 లక్షలు విలువైన ఔషధాలను విరాళంగా అందించారు.

ఈ మేరకు దాతల తరపున టీటీడీ బోర్డు సభ్యులు సదాశివరావు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు ఔషధాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళం

చెన్నైకు చెందిన పొన్నయ నాగేశ్వరన్ అనే భక్తుడు గురువారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభం

అమరావతి, జనవరి 1: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని మండలంలోని దండేపల్లి క్లస్టర్ ఏఈవో మౌనిక అన్నారు. ఇవాళ దండేపల్లి గ్రామంలో (న్యాచురల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్ పై ) రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆవెు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. వ్యవసాయంలో వేప నూనె అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుసంఘం సభ్యులు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సోర్ కార్యక్రమంలో పాల్గొని, ఏఐ సర్టిఫికేట్లను అందించనున్న భారత రాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, జనవరి 1:న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రం (ఆర్బీసీసీ)లో జనవరి 1, 2026న గురువారం ఉదయం 11 గంటలకు స్కిల్ ఇండియా మిషన్లో భాగంగా ప్రారంభించిన సోర్ (స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్) ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము హాజరుకానున్నారు.

భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎంఎస్డీఈ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. భవిష్యత్తులో ఏఐ రంగం కోసం భారత శ్రామిక శక్తిని సిద్ధం చేసేందుకు ప్రభుత్వానికున్న ప్రాధాన్యతను ఇది చాటిచెబుతుంది.

భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి గౌరవ శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయమంత్రి (స్వతంత్ర బాధ్యత), విద్యాశాఖ సహాయమంత్రి గౌరవ శ్రీ జయంత్ చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

ఈ సందర్భంగా విద్యార్థులు, పార్లమెంటు సభ్యులతో సహా పలువురు అభ్యర్థులకు కృత్రిమ మేధ (ఏఐ) సర్టిఫికేట్లను రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము అందిస్తారు. భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనేలా యువతను ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయ అవగాహనా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిస్తారు. ఇందులో భాగంగా రాష్ట్రపతి భవన్ లో "ఏఐ ఫర్ బిగినర్స్" అనే ప్రత్యేక సెషన్ను ఎంఎస్డీఈ నిర్వహిస్తుంది.

ఈ మంత్రిత్వ శాఖకు ప్రధాన ఏఐ భాగస్వామి అయిన గూగుల్ సహకారంతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఏఐ నిపుణుడు ఈ ఇంటరాక్టివ్ లెర్నింగ్ మాడ్యూల్కు నాయకత్వం వహిస్తారు.

రాయిరంగ్పూర్లో ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని వర్చువల్ పద్ధతిలో రాష్ట్రపతి ప్రారంభించనున్నారు.

ఇది ఉత్తర ఒడిశాకు ప్రధాన విద్యా కేంద్రంగా పనిచేస్తుంది. ఇది నైపుణ్యాధారిత కోర్సులు అందిస్తూ, శిక్షణతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ, వారికి అండగా నిలుస్తుంది.

వివిధ రంగాల్లో పని స్వభావాన్ని, నైపుణ్య అవసరాలను కృత్రిమ మేధ మారుస్తోంది. అందరికీ అందుబాటులో ఉండేలా, ప్రస్తుత కాలానికి అనుగుణంగా సమ్మిళిత ఏఐ శిక్షణకు ఎంఎస్డీఈ ప్రాధాన్యతనిస్తోంది. సోర్ – స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్ వంటి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఏఐ నైపుణ్యాలను పొందేలా ఈ మంత్రిత్వ శాఖ తోడ్పాటునందిస్తోంది.

# వృద్ధాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు.. నటి శ్యామలను పరామర్శించిన సజ్జనార్



హైదరాబాద్, జనవరి 1:నూతన సంవత్సర వేడుకల్లో ఆర్భాటాలకు పోకుండా, మానవత్వమే మిన్న అని చాటిచెప్పారు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీ.సీ. సజ్జనార్. జనవరి 1వ తేదీన ఆయన అత్యంత వినూత్నంగా, సేవా కార్యక్రమాలతో తన ఏడాదిని ప్రారంభించారు. కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఆయన, అక్కడి వృద్ధులతో సమయాన్ని గడిపారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారితో కలిసి కొత్త ఏడాది వేడుకలను జరుపుకున్నారు.

అనంతరం అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సీనియర్ నటి పావలా శ్యామల గారిని పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో ఉన్న ఆమెకు అండగా నిలిచిన పోలీస్ అధికారులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, తన అనుభూతులను సీపీ సజ్జనార్ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలని, తల్లిదండ్రులను భారంగా కాకుండా బాధ్యతగా చూసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

# భవిష్యత్తును మార్చే శక్తి విద్య ఒక్కటే : సర్పంచ్ బానోత్ కావేరి

నార్నూర్, జనవరి 1 : మనిషి భవిష్యత్తును మార్చే శక్తి ఒక విద్యకే ఉంటుందని నార్నూర్ సర్పంచ్ బానోత్ కావేరి అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సర్పంచ్ బానోత్ కావేరిని శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ కావేరి మాట్లాడుతూ.. నేను మీలాగే విద్యార్థి దశ నుంచి ఉన్నత చదువులు చదివి రాజకీయంలోకి అడుగుపెట్టానన్నారు. ప్రజా సేవ కోసం

ప్రజలు తనను సర్పంచ్గా గెలిపించారని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని, ఆ దిశగా కష్టపడి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలోని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, వార్డెన్ వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# ఈ ఏడాది అందరికీ మంచి జరగాలి

**-ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సన్మానం, శుభాకాంక్షలు**

సిర్పూర్( యు) జనవరి 1: ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మికి ఇవాళ సిర్పూర్ (యు) మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొడసం ధర్మారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే కోవలక్ష్మికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మంచి కలగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సిర్పూర్ (యు) మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అర్క నాగోరావు, పవర్ గూడ సర్పంచ్ కురుకుటె కమల ప్రహ్లాద్, ఉప సర్పంచ్ మధుకర్, బాబ్జిపేట్ సర్పంచ్ ఆత్రం మాధవ్ రావు, మండల నాయకులు ఆత్రం ప్రకాష్, ఆత్రం వెూతిరం, తోడసం జూగాది రావు, అత్రం దేవరాజ్, ఆడ ప్రకాష్, తోడసం జైవంత్ రావు, వెడ్మ సాగర్, కొట్నాక్ భగవంత రావు, ఎమ్మెల్యే అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు డిఫెన్స్ డ్రైవింగ్పై అవగాహన : నల్లగొండ ఆర్ఎం జానిరెడ్డి




నల్లగొండ , జనవరి 01 : గత సంవత్సరం నల్లగొండ రీజియన్లో 0.04 శాతం యాక్సిడెంట్ రేట్ నమోదైందని, దీనిని తగ్గించి సున్నా శాతానికి తెచ్చేందుకు డ్రైవర్లందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్ పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం నల్లగొండ డిపో నందు ఆర్ఎం జానిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఎన్.వాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ.. ఈ సంవత్సరం జీరో యాక్సిడెంట్ ఉండే విధంగా ప్రయత్నం చేయాలని డ్రైవర్లందరికీ సూచించారు. వేగం ప్రధానం కాదు.. గమ్యం చేరడం ముఖ్యం కావున గమనించి జేబీఎం డ్రైవర్లు, హెయిర్ బస్ డ్రైవర్లు, మన డ్రైవర్లు సెల్ ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా ఏకాగ్రతతో నడిపి ప్రమాదాలను నివారించాలని కోరారు. డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వాణి మాట్లాడుతూ.. యాక్సిడెంట్ జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్లుప్తంగా తెలిపారు. ముఖ్యంగా జేబీఎం డ్రైవర్, ప్రైవేట్ డ్రైవర్స్ నైపుణ్యంతో డ్రైవింగ్ చేసి ప్రమాదాలను నివారించాలనారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ ఎంత ప్రమాదమో వివరించారు. డ్రైవర్లు సరిపడా నిద్ర, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించి ఏకాగ్రతతో డ్రైవింగ్ చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం, సూపర్ వైజర్లు, జేబీఎం సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ

నల్గొండ, జనవరి 1:చండూరు మండలం అంగడిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ చండూరు పట్టణాధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ నోట్బుక్స్ పంపిణీ చేశారు. గురువారం తన పుట్టినరోజును పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు నోట బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, స్వీట్లు అందించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మంచుకొండ సంజయ్, నల్లగంటి మల్లేశ్, బోయపల్లి భిక్షపతి గౌడ్, బొల్లం స్వామి, సింగాపురం జనార్దన్, నకరికంటి వేణు, జెల్ల శ్రీను, అంబల్ల శంకర్, పనస ఆంజనేయులు, చింతకుంట్ల వెంకన్న, బొల్లం మధు యాదవ్ పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలందిస్తాం..

**-ఓరుగల్లు వాసుల మనస్సులు గెలుస్తాం**
**-శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే తాట తీస్తాం**
**-వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**
**-పోలీస్ కమిషనరేట్ లో నూతన సంవత్సర వేడుకలు**

వరంగల్, జనవరి 1: వరంగల్ పోలీసులు ప్రజలకు అత్యుత్తమ సేవలందించడానికి పోటీలు పడి పని చేస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. పోలీసులు తమ పనితీరుతో ఓరుగల్లు వాసుల మనస్సులు గెలిచే రీతిలో పనిచేస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవ్వరైనా శాంతిభద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తే తాట తీస్తామని వరంగల్ పోలీస్ కమి షనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ క్యాంప్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బందితో పాటు ప్రభుత్వ అధికారులు, పాఠశాల విద్యా ర్థులు, మీడియా ప్రతినిధులు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు, మొక్కలను అందజేశారు.

ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ ఆఫీసర్స్ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే పోలీస్ అధికారులు, సిబ్బంది సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా తమ ఆరోగ్యం పట్ల పోలీస్ అధికారులంతా శ్రద్ధ వహించాలని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీలు రాజ మహేంద్ర నాయక్, దార కవిత ఏఎస్పీ శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా అదనపు డీసీపీలు రవి, రాయల ప్రభాకర్ రావు, బాలస్వామి, సురేష్ కుమార్, శ్రీనివాస్ లతో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్ లు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ సీపీ సాయిచైతన్యను కలిసిన ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు



నిజామాబాద్, జనవరి 1: నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను జిల్లా ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆఫీసర్స్ క్లబ్ తరఫున పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హమ్దాన్, సెక్రటరీ డాక్టర్ జలగం తిరుపతిరావు, జాయింట్ సెక్రటరీ శ్యామ్ సుందర్ రెడ్డి, దాస్, అంతిరెడ్డి రాజారెడ్డి, దయాకర్ గౌడ్, సుధాకర్ రావు, స్వామి దాస్, ఆఫీసర్ క్లబ్ మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో నాసిక్-సోలాపూర్-అక్కల్కోట్ మధ్య 6 వరుసల గ్రీన్ఫీల్డ్ యాక్సెస్-కంట్రోల్డ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్

న్యూ ఢిల్లీ, జనవరి 1:మహారాష్ట్రలోని నాసిక్- సోలా పూర్-అక్కల్కోట్ మధ్య 6 వరుసల గ్రీన్ఫీల్డ్ యాక్సెస్-కంట్రోల్డ్ రహదారిని నిర్మించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన నేడు సమావేశమైన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. 374 కిలోమీటర్ల పొడవున్న ఈ కారిడార్ను రూ. 19,142 కోట్ల మూలధన వ్యయంతో బీఓటీ పద్ధతిలో నిర్మించనున్నారు. మ్యాప్లో చూపించినట్లుగా కర్నూలును అనుసంధానించే ఈ ప్రాజెక్టు.. నాసిక్, అహల్యానగర్, సోలాపూర్ వంటి ముఖ్యమైన ప్రాంతీయ నగరాలకు అనుసంధానతను అందిస్తుంది. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ సూత్రం ప్రకారం సమగ్ర రవాణా మౌలిక సదుపాయాల అభివృద్ధిని సులభతరం చేసే విషయంలో ఈ ప్రాజెక్టు ఒక ముఖ్యమైన పురోగతిగా ఉంది.

పంగ్రిలో (నాసిక్ సమీపంలో) సమృద్ధి మహామార్గ్, నాసిక్లో ఎన్హెచ్-60 (ఆడేగావ్) జంక్షన్ వద్ద ఆగ్రా-ముంబయి కారిడార్తో, వధావన్ పోర్ట్ ఇంటర్చేంజ్ సమీపంలో ఢిల్లీ-ముంబయి ఎక్స్ప్రెస్వేతో ఈ నాసిక్-అక్కల్కోట్ కారిడార్ అనుసంధానమౌతుంది. పశ్చిమ తీరం నుంచి తూర్పు తీరం వర కు ఉండే ఈ ప్రతిపాదిత కారి డార్ నిరంతర అనుసంధానతను అందిస్తుంది. చెన్నై పోర్ట్ వైపు నుంచి కర్నూలు, కడప, రేణి గుంట, తిరువళ్లూరు మీదుగా హసాపూర్ (మహారాష్ట్ర సరిహద్దు) వరకు ఉండే నాలుగు వరుసల కారిడార్ల (700 కి.మీ పొడవు) నిర్మాణం ఇప్పటికే కొనసాగు తోంది. ప్రయాణ దూరాన్ని 201 కిలోమీటర్లు, ప్రయాణ సమయాన్ని 17 గంటల మేర తగ్గించడంతో పాటు ప్రయాణ సామర్థ్యాన్ని మెరుగుపరచాలన్న ప్రాథమిక లక్ష్యంతో ఈ ప్రతిపా దిత ఆరు వరుసల గ్రీన్ఫీల్డ్ ప్రాజెక్ట్ను చేపడుతున్నారు.

ఓర్వకల్, కొప్పర్తి వంటి ప్రధాన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ) కేంద్రాల వద్ద సరకు రవాణా విషయంలో సామర్థ్యాన్ని ఈ నాసిక్ – అక్కల్కోట్ (సోలాపూర్) అనుసంధానత మెరుగుపరుస్తుంది.

# ఫిడే వరల్డ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్షిప్లో కాంస్యం గెలుచుకున్న అర్జున్ ఎరిగైసికి ప్రధాని అభినందన

న్యూ ఢిల్లీ, జనవరి 1:దోహాలో నిర్వహించిన ఫిడే వరల్డ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్షిప్లో కాంస్య పతకాన్ని సాధించిన భారత చెస్ గ్రాండ్మాస్టర్ అర్జున్ ఎరిగైసిని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు అభినందించారు. ఫిడే రాపిడ్ చెస్ ఛాంపియన్షిప్లో కాంస్య పతకాన్ని గెలిచిన కొన్ని రోజులకే ఆయన ఈ విజయాన్ని సాధించారు. ప్రపంచ చదరంగంలో భారత్కు గర్వకారణంగా నిలిచే మరో దోహాలో నిర్వహించిన ఫిడే వరల్డ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్షిప్లో కాంస్యాన్ని గెలుచుకున్న అర్జున్ ఎరిగైసికి అభినందనలు. ఇటీవలే ఫిడే రాపిడ్ చెస్ ఛాంపియన్షిప్లోనూ ఆయన కాంస్య పతకాన్ని సాధించారు. ఆయన నైపుణ్యం, ఓర్పు, అభిరుచి అసామాన్యమైనవి. ఆయన విజయాలు మన యువతకు నిరంతర స్ఫూర్తి. ఆయనకు నా శుభాకాంక్షలు.

# అయోధ్యలో రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ రెండో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జనవరి 1: అయోధ్యలో రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ జరిగి రెండేళ్లు పూర్తయిన శుభ సందర్భంగా దేశ ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వార్షికోత్సవాన్ని భారతీయ విశ్వాసానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే దివ్య ఉత్సవంగా ప్రధాని శ్రీ మోదీ అభివర్ణించారు. స్వదేశీ, విదేశీ భక్తులందరి తరపున శ్రీరాముని పాదాలకు వినమ్ర నమస్కారాలను అర్పిస్తూ.. దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

శతాబ్దాల నాటి సంకల్పం సాకారమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ.. శ్రీరాముని అనుగ్రహం, ఆశీస్సులతో అయిదు శతాబ్దాలుగా కోట్లాది భక్తుల పవిత్ర కల సాకారమైందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. రామ్ లల్లా తన దివ్యమైన ఆలయంలో మళ్లీ కొలువుదీరారని అన్నారు. ఈ ఏడాది అయోధ్యలో ధర్మధ్వజానికి, రామ్ లల్లా ప్రతిష్ఠ ద్వాదశి వైభవానికి సాక్ష్యంగా నిలుస్తోందని ఆయన తెలిపారు. గత నెలలో ఈ ధర్మధ్వజాన్ని ప్రతిష్ఠించే భాగ్యం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రధానమంత్రి అన్నారు.

మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముని స్ఫూర్తితో ప్రతి పౌరుని హృదయంలో సేవా, అంకిత భావం, కరుణ వంటి గుణాలు పెంపొందాలని ప్రధాని ఆకాంక్షించారు. ఈ విలువలే సంపన్నమైన, ఆత్మనిర్భర భారత్ నిర్మాణానికి పునాదులని ఆయన పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమం ఎక్స్ లో చేసిన పోస్టులో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇలా పేర్కొన్నారు.

"అయోధ్య పవిత్ర భూమిపై నేడు రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ రెండో వార్షికోత్సవం జరుపుకుంటున్నాం. ఈ వార్షికోత్సవం మన విశ్వాసం, విలువలకు ఒక దివ్యమైన వేడుక. ఈ పవిత్ర సందర్భంలో దేశ, విదేశాల్లోని రామ భక్తులందరి తరపున శ్రీరాముడి పాదాలకు నా కోటి నమస్కారాలు, వందనాలు. దేశ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

"శ్రీరాముని అపరిమితమైన కృప, ఆశీర్వాదాలతో కోట్లాది మంది రామ భక్తుల ఐదు శతాబ్దాల నాటి సంకల్పం నెరవేరింది. నేడు రామ్ లల్లా తన వైభవోపేతమైన ఆలయంలో తిరిగి కొలువుదీరారు. ఈ సంవత్సరం, అయోధ్య ధర్మ ధ్వజం, రామ్ లల్లా ప్రతిష్ఠ ద్వాదశికి సాక్ష్యంగా నిలుస్తోంది. గత నెలలో ఈ ధ్వజాన్ని ప్రతిష్ఠించే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

పురుషోత్తముడైన శ్రీరాముని స్ఫూర్తి ప్రతి దేశవాసి హృదయంలో సేవ, అంకితభావం కరుణ వంటి భావాలను మరింత పెంపొందించాలని ఆకాంక్షిస్తున్నాను.

# జాతీయ ప్రయోజనాల దృష్ట్యా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు ప్రగతి ద్వారా పూర్తి: ప్రధానమంత్రి

న్యూ ఢిల్లీ, జనవరి 1:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈరోజు ఉదయం ప్రగతి (ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్- ముందస్తు చర్యలతో కూడిన పాలన, సకాలంలో అమలు) ఐసీటీ-ఆధారిత బహుముఖ వేదిక 50వ సమావేశం జరిగింది. ఇది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంగా సహకార, ఫలితాల ఆధారిత పాలనలో 'ప్రగతి' ఒక కీలక మైలురాయిగా నిలిచింది. సాంకేతికతతో కూడిన నాయకత్వం, తక్షణ పర్యవేక్షణ, కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర సహకారం ద్వారా జాతీయ ప్రాధాన్యతలను క్షేత్రస్థాయిలో ఎలా విజయవంతం చేశాయో ఈ సమావేశం స్పష్టం చేసింది.

ఈ సమావేశంలో రోడ్లు, రైల్వేలు, విద్యుత్, జల వనరులు, బొగ్గు వంటి రంగాల్లోని అయిదు కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టులను సమీక్షించారు. ఈ ప్రాజెక్టులు 5 రాష్ట్రాల పరిధిలో విస్తరించి ఉండగా.. వీటి మొత్తం వ్యయం రూ.40,000 కోట్లకు పైగా ఉంది.

'పీఎం శ్రీ' పథకం సమీక్ష సందర్భంగా.. ఈ పథకం సమగ్రమైన, భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా ఉండే విద్యా వ్యవస్థకు జాతీయ ప్రమాణంగా మారాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం అమలు కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాకుండా విద్యార్థుల ఫలితాలను మెరుగుపరిచే దిశగా ఉండాలని అన్నారు. 'పీఎం శ్రీ' పథకాన్ని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు నిశితంగా పర్యవేక్షించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని ఇతర పాఠశాలలకు 'పీఎం శ్రీ' పాఠశాలలు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని సూచించారు. ఈ పాఠశాలల పనితీరును అంచనా వేయడానికి ప్రభుత్వ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని ప్రధానమంత్రి తెలిపారు.

ఈ సమావేశాన్ని గత దశాబ్దంలో పాలనా సంస్కృతిలో చూసిన గణనీయమైన పరివర్తనకు చిహ్నంగా ప్రధానమంత్రి అభివర్ణించారు. నిర్ణయాలు సకాలంలో ఉన్నప్పుడు సమన్వయం ప్రభావవంతంగా ఉన్నప్పుడు, జవాబుదారీతనం స్థిరంగా ఉన్నప్పుడు, ప్రభుత్వ పనితీరు వేగం సహజంగా పెరుగుతుందని, దాని ప్రభావం పౌరుల జీవితాల్లో నేరుగా కనిపిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ప్రగతి వేదిక ఆరంభాన్ని వివరిస్తూ ప్రధానమంత్రి తన పాత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజల ఫిర్యాదులను క్రమశిక్షణతో, పారదర్శకతతో, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించడానికి సాంకేతికత ఆధారిత 'స్వాగత్' (సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫిర్యాదులపై రాష్ట్రవ్యాప్త శ్రద్ధ) వేదికను ప్రారంభించినట్లు తెలిపారు.

దీని ఆధారంగా కేంద్రంలో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అదే స్ఫూర్తితో స్వాగత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా విస్తరిస్తూ 'ప్రగతి'ని రూపొందించినట్లు తెలిపారు. పెద్ద ప్రాజెక్టులు, ప్రధాన కార్యక్రమాలు, ప్రజల ఫిర్యాదుల పరిష్కారాన్ని ఒకే సమగ్ర వేదికపైకి తీసుకువచ్చి.. సమీక్ష, పరిష్కారం, తదుపరి చర్యల కోసం వేగవంతం చేసినట్లు ప్రధాని వివరించారు.

పరిధి, ప్రభావం

గత దశాబ్ద కాలంలో 'ప్రగతి' వ్యవస్థ ద్వారా రూ.85 లక్షల కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసినట్లు ప్రధానమంత్రి గుర్తించారు. భారీ స్థాయిలో సాగుతున్న ప్రధాన సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావడానికి ఈ వేదిక ఎంతో తోడ్పడినట్లు పేర్కొన్నారు.

2014లో ప్రగతి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 377 ప్రాజెక్టులను ఈ వేదిక ద్వారా సమీక్షించినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుల్లో గుర్తించిన 3,162 సమస్యల్లో 2,958 సమస్యలు (సుమారు 94 శాతం) విజయవంతంగా పరిష్కరించినట్లు తెలిపారు. దీనివల్ల ప్రాజెక్టుల జాప్యం, ఖర్చు పెరగడం, శాఖల మధ్య సమన్వయ లోపాలు గణనీయంగా తగ్గినట్లు చెప్పారు.

భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రగతి ప్రాముఖ్యత మరింత పెరిగిందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశంలో సంస్కరణల వేగాన్ని కొనసాగించడానికి, పథకాల ఫలాలు ప్రజలకు అందేలా చూడటానికి ప్రగతి వ్యవస్థ అత్యవసరమని ఆయన తెలిపారు.

2014 నుంచి ప్రభుత్వం ప్రాజెక్టుల అమలు, జవాబుదారీతనాన్ని ఒక వ్యవస్థీకృత రూపంలోకి తీసుకువచ్చిందని ప్రధానమంత్రి తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో ద్వారా పనులను నిర్ణీత సమయం, బడ్జెట్‌లో పూర్తి చేసే వ్యవస్థను నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రారంభమై, మధ్యలో నిలిచిపోయిన లేదా విస్మరించిన ప్రాజెక్టులను దేశ ప్రయోజనాల దృష్ట్యా పునరుద్ధరించి పూర్తి చేసినట్లు చెప్పారు.

దశాబ్దాలుగా నిలిచిపోయిన అనేక కీలక ప్రాజెక్టులు 'ప్రగతి' వేదిక ద్వారా పూర్తవ్వడం, వాటి అమలుకు మార్గం సుగమమైంది. వీటిలో 1997లో తొలిసారిగా ప్రతిపాదించిన అస్సాంలోని బోగిబీల్ రైలు-రోడ్డు వంతెన ఒకటి. అదే విధంగా 1995లో పనులు ప్రారంభమైన జమ్మూ-ఉధంపూర్- శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గం, 1997లో రూపకల్పన చేసిన నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, 2007లో ఆమోదం పొందిన భిలాయ్ స్టీల్ ప్లాంట్ ఆధునీకరణ, విస్తరణ. 2008, 2009లో మంజూరైన గదర్వారా, లారా సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులు ఉన్నాయి. అత్యున్నత స్థాయి పర్యవేక్షణ, ప్రభుత్వాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉంటే దశాబ్దాల నాటి అడ్డంకులను కూడా అధిగమించవచ్చని ఈ ప్రాజెక్టుల ఫలితాలు నిరూపిస్తున్నాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ప్రాజెక్టులు విఫలమయ్యేందుకు కేవలం సంకల్పం లేకపోవడం మాత్రమే కారణం కాదు... సమన్వయం, ఐకమత్యం లేకుండా పనిచేయడం వల్ల కూడా ప్రాజెక్టులు విఫలమవుతాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఒకే ఉమ్మడి లక్ష్యానికి అనుగుణంగా సంబంధిత భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ప్రగతి ఈ సమస్యను పరిష్కరించడంలో సహాయపడిందని ఆయన అన్నారు.

సహకార సమాఖ్యవాదానికి ఒక సమర్థమైన నమూనాగా ప్రగతిని ఆయన అభివర్ణించారు. ఇందులో కేంద్ర, రాష్ట్రాలు ఒకే జట్టుగా పనిచేస్తాయి. మంత్రిత్వ శాఖలు, విభాగాలు తమ పరిమితులను దాటి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాయి అని ప్రధానమంత్రి వివరించారు. ప్రగతి ప్రారంభమైనప్పటి నుంచి భారత ప్రభుత్వ కార్యదర్శులు, రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు సుమారు 500ల మంది ప్రగతి సమావేశాల్లో పాల్గొన్నారని శ్రీ మోదీ తెలిపారు. వారి భాగస్వామ్యం, నిబద్ధత, క్షేత్రస్థాయి అవగాహనకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక సమీక్షా వేదిక నుంచి సమస్య పరిష్కారం కోసం అసలైన వేదికగా ప్రగతి పరిణామం చెందేలా ఇవి దోహదం చేశాయన్నారు.

జాతీయ ప్రాధాన్యాలకు తగిన వనరులు, అన్ని రంగాల్లో స్థిరమైన పెట్టుబడులు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రధానమంత్రి తెలిపారు. ప్రణాళిక నుంచి అమలు దాకా మొత్తం వ్యవస్థను బలోపేతం చేయాలనీ... టెండర్ల నుంచి క్షేత్రస్థాయి పంపిణీ వరకు జాప్యాలను తగ్గించాలని ఆయన మంత్రిత్వ శాఖలకు, రాష్ట్రాలకు పిలుపనిచ్చారు.

### సంస్కరణ, పనితీరు, పరివర్తన

ఈ సందర్భంగా తదుపరి దశకు సంబంధించి స్పష్టమైన అంచనాలను ప్రధానమంత్రి పంచుకున్నారు. "సరళీకరణ కోసం సంస్కరణలు, ఫలితాలను అందించడానికి పనితీరు, ప్రభావం చూపడానికి పరివర్తన" అనే తన సంస్కరణ, పనితీరు, పరివర్తన దార్శనికతను ఆయన వివరించారు.

సంస్కరణ అంటే ప్రక్రియల నుంచి పరిష్కారాల వైపు పయనించడం... విధానాలను సరళీకృతం చేయడం... జీవన సౌలభ్యం, వ్యాపార సౌలభ్యం కోసం వ్యవస్థలను మరింత స్నేహపూర్వకంగా మార్చడమేనని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

పనితీరు అంటే సమయం, వ్యయం, నాణ్యతలపై సమానంగా దృష్టి సారించడమేనని ఆయన తెలిపారు. ఫలితాల ఆధారిత పాలన ప్రగతి ద్వారా బలోపేతం అయిందనీ, ఇప్పుడు అది మరింత లోతుగా విస్తరించాలని ఆయన అన్నారు.

సకాలంలో లభించే సేవలు, ఫిర్యాదుల వేగవంతమైన పరిష్కారం, మెరుగైన జీవన సౌలభ్యం గురించి వాస్తవానికి పౌరులు ఏమనుకుంటున్నారనే దాని ఆధారంగానే పరివర్తనను కొలవాలని శ్రీ మోదీ పేర్కొన్నారు.

వికసిత్ భారత్ ఏ 2047 అనేది ఒక జాతీయ సంకల్పం... నిర్దిష్ట కాలపరిమితితో కూడిన లక్ష్యం... దానిని సాధించడానికి ప్రగతి ఒక శక్తిమంతమైన చోదక శక్తి అవుతుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ముఖ్య కార్యదర్శి స్థాయిలో... ముఖ్యంగా సామాజిక రంగానికి సంబంధించి ప్రగతి తరహా యంత్రాంగాలను సంస్థాగతీకరించాలని ఆయన రాష్ట్రాలను ప్రోత్సహించారు.

ప్రగతి కార్యక్రమాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడం కోసం ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియలోని ప్రతి దశలోనూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ప్రగతి50 కేవలం ఒక మైలురాయి మాత్రమే కాదు... అది ఒక నిబద్ధత అని పేర్కొంటూ ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. వేగవంతమైన అమలు, అత్యున్నత నాణ్యత, పౌరులకు కచ్చితమైన ఫలితాలను నిర్ధారించడం కోసం రాబోయే సంవత్సరాల్లో ప్రగతిని మరింత బలోపేతం చేయాలన్నారు.


కేబినెట్ కార్యదర్శి ప్రజెంటేషన్

50వ ప్రగతి మైలురాయి సందర్భంగా కేబినెట్ కార్యదర్శి ఒక సంక్షిప్త ప్రజెంటేషన్ ఇచ్చారు. అందులో ప్రగతి కీలక విజయాలను హైలైట్ చేస్తూ... అది భారత పర్యవేక్షణ, సమన్వయ వ్యవస్థను పునర్నిర్మించిన తీరును వివరించారు. ఈ కార్యక్రమం మంత్రిత్వ శాఖలు, కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసిందన్నారు. నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసే సంస్కృతిని పెంపొందించిందని తెలిపారు. దీని ఫలితంగా ప్రాజెక్టుల అమలు వేగవంతమైందని పేర్కొన్నారు. పథకాలు, కార్యక్రమాల కీలక దశల్లో అమలు ప్రక్రియ మెరుగుపడిందని, ప్రజల ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం లభించిందని ఆయన వివరించారు.

# అంకితభావంతో పనిచేయాలి - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**-ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు, ఉద్యోగులు**

**-వసతి గృహ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేసిన జిల్లా కలెక్టర్**



సంగారెడ్డి, జనవరి 01 (నేటి నిజం ప్రతినిధి) ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు,సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతి నిధులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో బాధ్యతాయుతంగా, అంకితభావంతో పనిచేయాలన్నారు.

జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లక్ష్యాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేయాలన్నారు.

అనంతరం సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు అందజేసి, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో మంచి స్థానంలో నిలవాలని ప్రోత్సహించారు.


ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వసతి గృహ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రమాదాలు జీరో స్థాయికి తీసుకొస్తాం - టీజీఎస్ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి

హైదరాబాద్, జనవరి 1:రోడ్ సేఫ్టీ మంత్ జనవరి 1న (ఈ రోజే) ప్రారంభించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సంకల్పం తీసుకున్నారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు.

అందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండీ నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ ఆర్టీసీ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్స వాలు కార్యక్రమం ప్రారంభిస్తుందన్నారు.ఆర్టీసీ ప్రతి రోజు 10 వేల బస్సులు నడుపుతుందన్నారు. 60 లక్షల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుంది. 39 వేల మంది ఆర్టీసీ, 6 వేల మంది తాత్కాలిక సిబ్బంది పని చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం 600 ప్రమాదాలు జరుగుతు న్నాయి. ప్రమాదాలు తగ్గించడా నికి ప్రతి డిపోలో డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం , బ్రీత్ అనలైజర్ టెస్టులు చేయడం జరుగుతుందన్నారు ఎండీ నాగిరెడ్డి.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఇప్పించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి



రాజన్న సిరిసిల్ల,జనవరి 1:నేటినిజం ప్రతినిధి): ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన బకాయిలను ఇప్పించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గురువారం వేములవాడలో రిటైర్డ్ ఉద్యోగులు వినతిపత్రం అందజేసి కోరారు. తాము ఉద్యోగ విరమణ పొంది 22 మాసాల అవుతున్నందున రావాల్సిన బకాయిలు ప్రభుత్వం నుండి అందకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఇప్పటికే 42 మంది ఆవేదనతో ఉద్యోగులు మృతి చెందారని కూడా తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమ బకాయులు ఇప్పించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రిటైర్మెంట్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జనపాల వెంకటయ్య, డివిజన్ కన్వీనర్ ధర్మయ్య, కో కన్వీనర్ తిరుపతి, శ్రీనివాస్, చక్రపాణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశాలో అంచుల చదును సహా 2 వరుసల జాతీయ రహదారి-326 విస్తరణకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం

న్యూ ఢిల్లీ, జనవరి 1:ఒడిశా రాష్ట్రంలో 'ఎన్‌హెచ్(ఓ)' కింద 'ఈపీసీ' పద్ధతిలో ప్రస్తుత 2 వరుసల జాతీయ రహదారిని అంచుల చదును సహా విస్తరణ- బలోపేతం చేసే పనులకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన మంత్రి మండలి ఇవాళ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఎన్‌హెచ్-326 పరిధిలో 68.600 కిలోమీటరు నుంచి 311.700 కిలోమీటరు వరకూ రహదారిని రెండు వైపులా అంచుల చదును (పేవ్డ్ షోల్డర్స్) సహా ఉన్నతీకరిస్తారు.

### ఆర్థిక ప్రణాళిక:

ఈ ప్రాజెక్టు మూలధన వ్యయం రూ.1,526.21 కోట్లు కాగా, ఇందులో రూ.966.79 కోట్ల విలువైన సివిల్ నిర్మాణ పనులు కూడా భాగంగా ఉంటాయి.

### ప్రయోజనాలు:

ఈ ఉన్నతీకరణ పనులు పూర్తయితే జాతీయ రహదారి-326పై ప్రయాణం వేగంగా, సురక్షితంగా విశ్వసనీయంగా సాగడమే కాకుండా దక్షిణ ఒడిశా ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా గజపతి, రాయగడ, కోరాపుట్ జిల్లాలు లబ్ధి పొందుతాయి. రహదారి అనుసంధానం మెరుగుతో స్థానిక ప్రజలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, పర్యాటక కేంద్రాలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుంది. మార్కెట్ల విస్తరణతోపాటు ఆరోగ్య సంరక్షణ ఇనుమడిస్తుంది. ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా ఈ ప్రాంత సార్వజనీన ప్రగతికి బాటలు పడతాయి.

### వివరాలు:

ఈ జాతీయ రహదారి పరిధిలోగల మోహన-కోరాపుట్ విభాగం భౌగోళిక స్థితి (ఇంటర్మీడియట్ లేన్/2-లేన్, అనేక లోపభూయిష్ట ప్రదేశాలు, నిటారుగా, వాలుగా ఉన్న ప్రాంతాల వల్ల) ప్రమాణాలకు అనుగుణంగా లేదు. అలాగే రహదారి సంధానం, క్యారేజ్‌వే వెడల్పులో నిర్దిష్ట ప్రమాణాలకు సరితూగని లోపాలున్నాయి. దీనివల్ల భారీ వాహనాల రాకపోకలు సురక్షితంగా, సమర్థంగా సాగడం కష్టతమవుతోంది. ఫలితంగా ఓడరేవులు, తీరప్రాంత పారిశ్రామిక కూడళ్లకు సరకుల రవాణా మందగిస్తోంది. ఈ లోపాలను (వక్రతలను పునర్నిర్మానం, వాలు మెరుగుదల) సరిదిద్ది రహదారి ఇరువైపులా అంచులను కూడా చదును చేయాల్సి ఉంది. ఇది ప్రస్తుతం 2 వరుసల రహదారి అయినప్పటికీ, ఇందులోని లోపాలను సరిదిద్ది అంచులను చదును చేయడం ద్వారా ఉన్నతీకరించడం తప్పనిసరి. దీనివల్ల ముప్పు ప్రదేశాల తొలగింపు, కాలిబాటను బలోపేతం అవుతాయి. ప్రయాణిక, వస్తు రవాణా సురక్షితంగా, నిరంతరాయంగా కొనసాగుతూ వాహన నిర్వహణ వ్యయం కూడా తగ్గుతుంది.

ఈ ఉన్నతీకరణ పనులు పూర్తయితే, మోహన-కోరాపుట్ నుంచి ప్రధాన ఆర్థిక-రవాణా కారిడార్లకు మెరుగైన, ప్రత్యక్ష అనుసంధానం కలుగుతుంది. ఆ మేరకు జాతీయ రహదారులు-26, 59,16 సహా రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌లకు సంధానం మెరుగవుతుంది. అంతేగాక గోపాల్‌పూర్ ఓడరేవు, జైపూర్ విమానాశ్రయం, చివరి అంచెలోగల వివిధ రైల్వే స్టేషన్లకూ వెళ్లే మార్గం సుగమమవుతుంది. కీలకమైన పారిశ్రామిక-రవాణా కేంద్రాలు (జేకే పేపర్, మెగా ఫుడ్ పార్క్, నాల్కో, ఐఎంఎఫ్ఏ, ఉత్కళ్ అల్యూమినా, వేదాంత, హెచ్ఏ ఎల్) సహా విద్యా, పర్యాటక (ఒడిశా సెంట్రల్ యూనివర్సిటీ, కోరాపుట్ మెడికల్ కాలేజ్, తప్తపాణి, రాయగడ) కేంద్రాలను ఈ కారిడార్ సంధానిస్తుంది. తద్వారా సరకు రవాణా వేగం పుంజుకుని, ప్రయాణ సమయం ఆదా కావడంతోపాటు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది.

దక్షిణ ఒడిశా (గజపతి, రాయగడ, కోరాపుట్ జిల్లాలు) పరిధిలోకి వచ్చే ఈ ప్రాజెక్ట్ వాహన రాకపోకలను వేగిరపరచడంతోపాటు సురక్షితం చేస్తుంది. పారిశ్రామిక, పర్యాటక వృద్ధికి ఉత్తేజమిస్తూ ఆకాంక్షాత్మక-గిరిజన ప్రాంతాల్లో సేవా ప్రదానాన్ని మెరుగుపరుస్తుంది. రాష్ట్ర, అంతర్రాష్ట్ర సంధానం గణనీయంగా మెరుగవుతుంది. ఆర్థిక విశ్లేషణ ప్రకారం ఈ ప్రాజెక్టు 'ఇఐఆర్ఆర్' 17.95 శాతం (మూలం వద్ద) ఉంటుంది... అయితే, ఆర్థిక రాబడి (ఎఫ్ఐఆర్ఆర్) ప్రతికూల (-2.32 శాతం) విలువను చూపుతోంది. ఆర్థిక అంచనాలు వివరించే సామాజిక-మార్కెటేతర ప్రయోజనాలు... అంటే- ప్రయాణ సమయం (మోహన-కోరాపుట్ మార్గంలో 2.5?3.0 గంటల సమయం, రమారమి 12.46 కిలోమీటర్ల దూరం ఆదా), వాహన నిర్వహణ వ్యయం ఆదా సహా భద్రత ఇనుమడించడం వల్ల ఆర్థిక ఫలితం మెరుగ్గా ఉంటుంది.

### అమలు వ్యూహం.. లక్ష్యాలు:

ఈ పనులను 'ఈపీసీ' విధానంలో చేపడతారు. తదనుగుణంగా నిర్దిష్ట నిర్మాణ- నాణ్యత-భరోసా సాంకేతిక పరిజ్ఞానాలను కాంట్రాక్టర్లు అనుసరించాల్సి ఉంటుంది. ఈ మేరకు 'ప్రీకాస్ట్ బాక్స్' తరహా అమరికలు సహా డ్రెయిన్లు, వంతెనలు, గ్రేడ్ సెపరేటర్ల కోసం ప్రీకాస్ట్ ఆర్‌సీసీ/పీఎస్‌సీ గిర్డర్లు, రీన్ఫోర్స్-ఎర్త్ వాల్ భాగాలపై ప్రీకాస్ట్ క్రాష్ బారియర్లు, ఒత్తిడి తట్టుకునే స్లాబ్‌లు, పేవ్‌మెంట్ లేయర్‌లలో సిమెంట్ ట్రీటెడ్ సబ్-బేస్ (సీటీఎస్‌బీ) వంటి పద్ధతులను పాటించాలి. నెట్‌వర్క్ సర్వే వెహికల్ (ఎన్ఎస్‌వీ), పీరియాడిక్ డ్రోన్-మ్యాపింగ్ వంటి ప్రత్యేక అధ్యయన, పర్యవేక్షణ సాధనాలతో నాణ్యత, పనుల ప్రగతిని ధ్రువీకరిస్తారు. నిర్దిష్ట అథారిటీ ఇంజనీర్ దైనందిన పర్యవేక్షణ బాధ్యతను నిర్వర్తిస్తారు. అలాగే ప్రాజెక్ట్ మానిటరింగ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (పీఎంఐఎస్) ద్వారానూ ప్రాజెక్టును పర్యవేక్షిస్తారు.

ప్రతి ప్యాకేజీలో నిర్దేశిత తేదీ నుంచి 24 నెలల్లోగా పనులు పూర్తి చేయాలన్నది లక్ష్యం కాగా, (మొత్తం కాంట్రాక్ట్ వ్యవధి 7 సంవత్సరాలు: నిర్మాణం 2 ఏళ్లు, 5 సంవత్సరాల డీఎల్‌పీ) తదుపరి ఐదేళ్ల పాటు లోపాలు సరిదిద్దడం సహా నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్లదే. చట్టబద్ధ అనుమతులు, అవసరమైన భూమి సేకరణ తర్వాత కాంట్రాక్టు ప్రదానం చేస్తారు.

### ఉపాధి కల్పన సామర్థ్యం సహా కీలక ప్రభావం:

ఒడిశాలోని తూర్పు-దక్షిణ ప్రాంతాల మధ్య వాహన రాకపోకల్లో వేగం, భద్రత పెంపుతోపాటు అనుసంధానాన్ని మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ రహదారి ముఖ్యంగా గజపతి, రాయగడ, కోరాపుట్ జిల్లాలను రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలతోనే కాకుండా పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తోనూ కలుపుతుంది. మెరుగైన రహదారి నెట్‌వర్క్ పారిశ్రామిక వృద్ధికి దోహదం చేస్తూ, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది, విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు పెరగడం సహా దక్షిణ ఒడిశాలోని గిరిజన, వెనుకబడిన ప్రాంతాల సార్వజనీన సామాజిక-ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది.

నిర్మాణం-నిర్వహణ వ్యవధిలో చేపట్టే వివిధ కార్యకలాపాలతో నిపుణ, పాక్షిక నిపుణ, కార్మికులకు గణనీయ ప్రత్యక్ష-పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

అలాగే నిర్మాణ సామగ్రి సరఫరా, రవాణా, పరికరాల నిర్వహణ సంబంధిత సేవలలో స్థానిక పరిశ్రమల పాత్ర కూడా పెరిగి, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు చేయూత లభిస్తుంది.

ది ఒడిశా రాష్ట్ర పరిధిలో గజపతి, రాయగడ, కోరాపుట్ జిలాల గుండా సాగుతుంది.

అలాగే మోహన, రాయగడ, లక్ష్మీపూర్, కోరాపుట్ వంటి ప్రధాన పట్టణా లను ఈ కారిడార్ సంధానిస్తుంది. ఒడిశాలో అనుసంధానం పెరగడమే కాకుండా జాతీయ రహదారి-326 చివరి దక్షిణ ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్‌తో అంతర్రాష్ట్ర సంబంధాన్ని పెంచుతుంది.

"ఒడిశా రాష్ట్రంలోని అస్కా సమీపాన ఎన్‌హెచ్-59 కూడలి నుంచి మోహన, రాయపనక, అమలభట, రాయగడ, లక్ష్మీపూర్ మీదుగా చింతూరు సమీపంలోని ఎన్‌హెచ్-30 కూడలి వద్ద ముగిసే ఈ మార్గాన్ని" కేంద్రం ప్రభుత్వం 2012 ఆగస్టు 14న ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఎన్‌హెచ్-326గా ప్రకటించింది.

# శబరిమల ఆలయం నుంచి ఎక్కువ మొత్తంలోనే బంగారం చోరీ : సిట్ నివేదిక


తిరువనంతపురం, జనవరి 1:: శబరిమల ఆలయంలో ద్వారపాలక విగ్రహాలకు బంగారం తాపడం చేపట్టిన సమయంలో బంగారం చోరీకి గురైన విషయం తెలిసిందే. ఆ కేసులో ప్రధాన నిందితుడి నుంచి ఇప్పటికే కొంత బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బృందం తాజాగా కొత్త నివేదిక రిలీజ్ చేసింది. అనుమానిత వ్యక్తులు అనుకున్న దాని కన్నా ఎక్కువ మోతాదులోనే బంగారాన్ని చోరీ చేసినట్లు సిట్ బృందం పేర్కొన్నది. కొల్లాం విజిలెన్స్ కోర్టులో దాఖలు చేసిన దరఖాస్తులో సిట్ ఆ అనుమానాలు వ్యక్తం చేసింది.

స్పాన్సర్ ఉన్నికృష్ణ పొట్టి, స్మార్ట్ క్రియేషన్స్ సీఈవో పంకజ్ భండారి, నగల వ్యాపారి గోవర్దన్ రొద్దంను కస్టడీలోకి తీసుకోవాలని సిట్ తన పిటీషన్‌లో కోరింది. సుమారు 43 కిలోల బరువున్న బంగారం పూసిన కాపర్ ప్లేట్లను ఎలక్ట్రోప్లేటింగ్ కోసం ప్రధాన నిందితుడు పొట్టికి అప్పగించారు. 2019లో స్మార్ట్ క్రియేషన్స్ వద్ద ఎలక్ట్రోప్లేటింగ్ చేశారు. అయితే ఆ ప్రక్రియ చేపట్టిన సమయంలో బంగారం చోరీ జరిగినట్లు గుర్తించారు.

రీప్లేటింగ్ కోసం ఫీజులో భాగంగా సుమారు 109.243 గ్రాముల బంగారాన్ని పంకజ్ భండారి తీసుకున్నారు. అయితే సిట్ బృందం ముందు ఆ మొత్తం బంగారాన్ని ఆయన అందచేశారు. ప్లేటింగ్ ప్రక్రియ తర్వాత రికవరీ చేసిన బంగారాన్ని గోవర్దన్‌కు అందజేసినట్లు సిట్ పేర్కొన్నది. సిట్ ముందు గోవర్ధన్ 474.960 గ్రాముల బంగారాన్ని చూపించారు. ఎలక్ట్రోప్లేటింగ్ కోసం పొట్టి ఇచ్చిన దానికి సమానంగా బంగారం అందజేసినట్లు గోవర్ధన్ చెప్పారు. అయితే ముందుగా అంచనా వేసిన దాని కన్నా.. కాపర్ ప్లేట్లు, ద్వారపాలక విగ్రహాలు, పిల్లర్లు, శ్రీకోవిల్ డోర్ ఫ్రేమ్‌ల నుంచి తీసిన బంగారం ఎక్కువ మొత్తంలో ఉన్నట్లు సిట్ గుర్తించింది. కోటింగ్ చేసిన బంగారం శ్యాంపిళ్లపై ప్రస్తుతం శాస్త్రీయ విశ్లేషణ చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే పది మందిని సిట్ అరెస్టు చేసింది. దీంట్లో ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు ఇద్దరు మాజీ అధ్యక్షులు కూడా ఉన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కాకాని చక్రపాణి

## జనవరి 2... కాకాని చక్రపాణి వర్ధంతి



ఆధునిక తెలుగు కథా, నవలా సాహిత్యంలో తనదైన శైలిలో ప్రత్యేకతను సంతరించుకున్న రచయిత కాకాని చక్రపాణి.

కథ, నవల, పరిశోధన, వ్యాసరచన అన్ని ప్రక్రియలలో అరుదైన, అసమాన ప్రావీణ్యం ఉన్న అతి తక్కువ మంది రచయితలలో కాకాని చక్రపాణి ఒకరు. ఆయన ఎన్నో నవలలు, వందలాది కథలు, విమర్శనా వ్యాసాలు రాశారు. కథలు, నవలలు, చరిత్ర గ్రంథాలు, ఇంగ్లీషు నుండి తెలుగులోకి, తెలుగు నుండి ఇంగ్లీషులోకి అలవోకగా అనువదించారు.

మానవతే ప్రధాన ఇతివృత్తంగా... వ్యక్తుల మధ్య స్నేహం, దాంపత్య, కుటుంబ సభ్యుల మధ్య సంబం ధాలు, చక్రపాణి లాగా చిత్రించిన రచయితలు బహు అరుదు. హాస్యం, వ్యంగ్యం, వాస్తవికత, మానవతా వాదంతో కూడుకొని ఉంటాయి ఆయన సృజనాత్మకత రచనలు. ఆధునిక తెలుగు కథా, నవలా సాహిత్యంలో చక్రపాణి పాత్రలు నేల విడిచి సాము చేయక, ఎంతో సుపరిచితాలనిపిస్తాయి.

కాకాని చక్రపాణి గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో 1942, ఏప్రిల్ 26వ తేదీన శ్రీరాములు, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. మంగళ గిరి సి.కె.ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం ముగించి, ఉన్నత విద్యను గుంటూరులో కొనసాగించారు. హైదరాబాద్ లో ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాలలో సుదీర్ఘ కాలం ఆంగ్ల భాషా బోధకుకులుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. తెలుగు నవలా సాహిత్యంపై 'సోమర్సెట్ మామ్ ప్రభావం' అన్న అంశంపై పరిశోధన చేసి పిహెచ్.డి పట్టా పొందారు.

రాజశేఖర చరిత్ర, అల్ప జీవి, మైదానం, చివరికి మిగిలేది, అసమ ర్థుని జీవయాత్ర వంటి గొప్ప తెలుగు నవలల్ని కాకాని చక్రపాణి ఆంగ్లంలోకి అనువదించారు.

భారతీయ కథాభారతి అనే గ్రంథంలో కాకాని చక్రపాణి అస్సామీ, ఉర్దూ, ఒడియా, కన్నడం, కశ్మీరీ, కొంకిణి, గుజరాతీ, డోగ్రీ, తమిళం, నేపాలీ, పంజాబీ, బెంగాలీ, భారతీయ ఆంగ్లం, మణిపురి, మరాఠీ, మలయాళం, మైథిలీ, రాజస్థానీ, సంస్కృతం, సింధీ, హిందీ భారతీయ భాషల్లోని ప్రముఖ కథకుల కథలకు తెలుగు అనువాదం చేశారు.

పోలీసు పంచాయితీ, పిచ్చివాళ్లు ఇదీ స్నేహమే, గుమ్మటం, శానటోరి యం, సంస్కరణ, ఓ హెన్రీ కానుకలు, ఆపద్బాంధవుడు, తాడుముక్క, నేరం చేసినవాడు, నౌకాయానం, అద్భుతం తదితర అనువాద రచనలు వివిధ పత్రికలలో ప్రచురింప జేశారు.

వేగుచుక్క, ఏడడుగులు, గోరంత దీపం, నూరు శిశిరాలు ది ఫ్రోస్ట్, నువ్వు నాకొద్దు, నిప్పు, జోధలో శీల పరీక్ష, మహానగరంలో మాఫియా, కాటేసిన అనృతం, అగ్నితీర్థం తదితర నవలలు రాశారు.

థ్రిల్లింత, పతిత పావని, మనిషి, నివురు లాంటి కథా సంపుటాలు వెలువరించారు. రాజశేఖర చరిత్ర, చివరికి మిగిలేది, మైదానం, అల్పజీవి ఇంగ్లీషులోకి అనువాదం చేశారు. ఆయన సిద్ధాంత గ్రంథం ... సాహిత్య ప్రభావం. సాహిత్య ప్రభావపు భిన్నకోణాలపై తెలుగులో వెలువడిన తొలి సిద్ధాంత గ్రంథం.

"తెలుగు నవలా సాహిత్యంపై సోమర్‌సెట్ మామ్ ప్రభావం" అన్నఅంశంపై పరిశోధన చేసారు. ఆ పరిశోధనలో భాగంగానే మామ్ రాసిన "ఆఫ్ హ్యూమన్ బాండేజ్" నవలను అనువదించారు.

కాకాణి చక్రపాణి, అత్యుత్తమ పరిశోధకులలో ఒకరు. మధ్య యుగ ఆంధ్ర దేశం, గాంధీ అనంతర భారత దేశం, కుతుబ్ షాహీలు వంటి గ్రంథాలకు సహ రచయితగా వ్యవహరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య చరిత్రను అద్భుతంగా చెప్పిన గ్రంథం 'గాంధీ అనంతర భారతదేశం'. కుతుబ్ షాహీల గ్రంథంలో 16, 17 శతాబ్దా లలో గోల్కొండ రాజధానిగా ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన కుతుబ్ షాహీ చక్రవర్తుల కాలపు రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక వర్ణచిత్రాన్ని చక్రపాణి అద్భుతంగా చిత్రించారు.

ఆంధ్రభూమి దినపత్రికలో చాలా సంవత్సారాలు "కథలు – కాకర కాయలు" అనే శీర్షిక నిర్వహిం చారు. క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ తమ 75వ యేట 2017, జనవరి 2వ తేదీన మరణించారు.

–రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాల మిస్ట్...
9440595494

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ దరఖాస్తు గడువును మరో మూడు నెలలు పొడిగింపు

హైదరాబాద్ జనవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్);పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ దరఖాస్తు గడువును ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఈబిసి, మైనారిటీలు, శారీరకంగా వికలాంగులైన విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే పోస్ట్–మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల (పిఎంఎస్) పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పోస్ట్–మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల మంజూరు, పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం నిర్ధారించడానికి ఆన్‌లైన్ :http://telanganaepass.cgg.gov.in (ఈ పాస్ పోర్టల్) ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కింద ఫ్రెష్, రిన్యువల్ స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం ఆన్‌లైన్‌లో కళాశాలలు, విద్యార్థుల నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

2025–26 విద్యా సంవత్సరానికి కళాశాలలు, విద్యార్థుల రిజిస్ట్రేషన్ టిజి ఈ పాస్ వెబ్‌సైట్‌లో గత జులై 1 నుండి ప్రారంభమై 31 డిసెంబర్–తో గడువు ముగిసింది. ఇప్పటివరకు, 10,89,233 మంది విద్యార్థుల్లో 7,82,779 మంది మాత్రమే నమోదు చేసుకున్నారు. సెట్‌లు అంటే కెఎల్‌ఎన్‌ఆర్, పిజిసెట్, లా సెట్ చివరి దశ, ఎస్‌డబ్లు 2 డేటా ఈ–పాస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడలేదు. విద్యార్థుల తాజా నమోదు కోసం విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదు కోసం సెట్ డేటా అవసరం.

దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు, కళాశాలల యాజమాన్యాలు ఈ–పాస్‌లో నమోదు చేసుకోవాలనుకునే అన్ని కళాశాలలు, విద్యార్థులు విద్యా సంవత్సరానికి దరఖాస్తు గడువును మార్చి 31 వరకు పొడింగించినట్లు సాంఘీక సంక్షేమ శాఖ వెల్లడించింది.

# ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### -సంఘం అధ్యక్షుడిగా ఆరె రాజు ముదిరాజ్‌పెద్దమ్మ గుడి చైర్మన్ గా ఆరె అనిల్ ముదిరాజ్



రాజన్న సిరిసిల్ల, నేటి నిజం ప్రతినిధిరాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆరె రాజు,ఉపాధ్యక్షుడిగా లాలశంకర్,క్యాషియర్ గా చొక్కాల రాజయ్య, ముఖ్య కార్యదర్శిగా పిట్టల బాబు,కార్యదర్శిగా ఆరె లక్ష్మణ్, సలహాదారునిగా చొక్కాల అనిల్,పెద్దమ్మ గుడి చైర్మన్ గా ఆరె అనిల్, ఉపాధ్యక్షుడిగా కర్నాల గంగాధర్ సలహాదారులుగా లాల భద్రయ్య,గంగు సురేష్,గుమ్మడి భాస్కర్,చోక్కాల విజయ్ లను గురువారం ముదిరాజ్ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. సంఘంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు మీడియాకు తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఐక్యమత్యంతో ముందుకు వెళ్తామన్నారు. నూతన కార్యవర్గం నూతన సంవత్సరం రోజున ఏర్పడడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వివిఎన్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్ల పంపిణీ



కరీంనగర్, జనవరి 1: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణంలోనిస్థానిక బొమ్మకల్ బైపాస్ లో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా వివిఎన్‌ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సిరిశెట్టి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి వన్నెతెస్తూ ఎంతోమంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఒక మార్గదర్శకునిగా నిలుస్తున్న విద్యావ్యత్త "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి స్ఫూర్తితో నేడు నూతన సంవత్సర వేడుకలను వృద్ధుల నడుమ నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. వివిఎన్‌ఆర్ ఫౌండేషన్ ప్రణాళికలో భాగంగా వృద్ధులకు పండ్లతో పాటు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.నరేందర్ రెడ్డి గొప్ప స్ఫూర్తి అని, ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు ప్రేరేపించడం, సమాజానికి చేయూత ఇవ్వాలనే పిలుపుతో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని చక్కగా నిర్వహిస్తున్న నిర్వాకుడు వీరమాధవ్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిఎన్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఎర్రోళ్ల మల్లేశం, ప్రసాద్ చారి, చొప్పదండి సత్యం, దినేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంద సంజీవరెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

### -గౌరవ డాక్టరేట్ తో సన్మానించిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ




హైదరాబాద్ జనవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రజాసేవలో అలుపెరుగని సేవలు అందించినందుకు గాను, రాజకీయాల్లో ప్రజల నుంచి మన్ననలను పొందినందుకు గాను తెలంగాణ రాష్ట్ర మాజీ పొల్యూషన్ బోర్డు మెంబర్ బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఘట్కేసర్ మాజీ జడ్పీటిసి మంద సంజీవరెడ్డి అన్న గారికి అరుదైన గుర్తింపు లభించింది. ఈ మేరకు పుదుచ్చేర్రీ లో ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా మంద సంజీవ రెడ్డి అన్న మాట్లాడుతూ డాక్టరేట్ అందజేసి గౌరవించిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ సభ్యులకు ధన్యవాదాలు అని, ప్రజా సేవలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డును అందజేశారని అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఇచ్చినందుకు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మంద సంజీవరెడ్డి అన్నారు.

# 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం

**- రాజ్యాంగపు నాలుగో స్తంభానికి గూడు లేదనటం భావ్యమా?**
**- నూతన సంవత్సరంలో మంత్రుల మనసులు మారాలని ఆకాంక్ష**
**- న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం**

ఖమ్మం, జనవరి 1 (నేటినిజం ప్రతినిధి) ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురదృష్టకరమని, ఖమ్మంలోని 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్–2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత దృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల అంశంలో పాలకులను, అధికారులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల,జనవరి 1:నేటినిజం ప్రతినిధి): వేములవాడ తిప్పాపూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ క్యాలెండర్ ను ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇప్పపూల అజయ్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాబీర్, తోటరాజు, సయ్యద్ సాబీర్, అక్రమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కరీంనగర్ రాక

### ఎస్సెస్సీ విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ




కరీంనగర్, జనవరి 1: (నేటినిజం ప్రతినిధి) ఈనెల 02న శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని షాసాహబ్ మొహాల్ల, ఆమెర్ నగర్ లోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్ లో ఉదయం 11గంటలకు ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ రిలీఫ్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, కరీంనగర్ పట్టణంతోపాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికలు పెడతామంటే అడ్డుకుంటాం

**-బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత బిజెపి, కాంగ్రెస్ పార్టీలదే**
**-బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీ వేదికగా రాజకీయ కార్యచరణ ప్రకటించాలి**
**-ఎంపీటీసీ జెడ్పీటిసి ఎన్నికలు పెడతామంటే అసెంబ్లీ ముట్టడిస్తానీ**
**-జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

హైదరాబాద్ జనవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే వేలాది మందితో రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు నేడు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, గుజ్జ కృష్ణ సమన్వయంతో అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది ఈ సమావేశానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కాంగ్రెస్ నేత వి.హెచ్, టిఆర్ఎస్ నేతలు సీ మధుసూనా చారి, వి శ్రీనివాస్ గౌడ్, టీజేఎస్ నేత పల్లె వినయ్, సిపిఐ నేత ధనుంజయ నాయుడు హాజరయ్యారు మొదటగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ప్రభుత్వం ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిర్వహిస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తి లేదని కామారెడ్డి డిక్లరేషన్ చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రాజకీయ పోరాట కార్యక్రమం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్లు పెంచకుండా బిజెపి మోకాలు అడ్డుతుందని, బిజెపికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే నూతన సంవత్సరంలోనైనా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జనవరిలో బీసీ సర్పంచుల రాష్ట్ర సమాచార ఏర్పాటు చేస్తామని ఫిబ్రవరి రెండో వారం నుండి బీసీల రథయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి ఏప్రిల్ మాసంలో లక్షల మందితో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు బీసీల పోరాట ఫలి తంగానే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు 86% సర్పంచులుగా గెలిచారని ఇది తమ పోరాట విజయమని ఆయన తెలిపారు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశం జాతీయస్థాయి పరిధిలో ఉందని బీసీ సంఘాలు ఒక్కతాటి మీదికి వచ్చి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జాతీయస్థాయిలో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఓబీసీ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ సామాజిక న్యాయం అమలు చేయడానికి ముందు వరుసలో ఉన్నారని మోడీ గారిని ఒప్పించి మెప్పిచ్చి బీసీ రిజర్వేషన్లు సాధిద్దామని త్వరలోనే ప్రధాని మంత్రి సమయం కోరుతామని బీసీ రిజర్వేషన్ అంశంలో ప్రధాన మంత్రిని కలవడానికి ప్రయత్నిస్తానని దత్తాత్రేయ వెల్లడించారు కాంగ్రెస్ నేత వి హనుమంతరావు మాట్లాడుతూసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని పైన ఒత్తిడి పెంచడానికి వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రైవేటు బిల్లు ప్రవేశపెడతామని ప్రవేటు బిల్లు ప్రవేశపెట్టే బాధ్యతను కూడా కాంగ్రెస్ సాధిస్తారని తనకు అప్పజెప్పిందని ఆయన వెల్లడించారు బీసీ రిజర్వేషన్ అంశంపై ప్రైవేట్ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టిన తర్వాత బీసీలకు అణుకులు ఎవరో వ్యతిరేకులు ఎవరో తేలిపోనుందని అందరూ అనుకూల మైతే బీసీ బిల్లు ఆమోదమై 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ఆయన వెల్లడించారు టిఆర్ఎస్ శాసనసభ పక్ష నేత సిరికొండ మధుసుధనా చారి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యా, ఉద్యోగాలు, చట్ట సభలలో మరియు కాంట్రాక్ట్ లలో 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్లు కల్పించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. లేకుంటే తెలంగాణ ఉద్యమం తరహా ప్రజలతో మమేకమై ప్రజా ఉద్యమాలతో ఉద్యమ కార్యచరణ ప్రకటించి 42% బీసీ రిజర్వేషన్లు సాధిద్దామని పిలుపు నిచ్చారు. సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసం చేయడమే కాకుండా, ఉన్న రిజర్వేషన్ల ను తగ్గించి 17% రిజర్వేషన్లు మాత్రమే బీసీలకు ఇవ్వడం జరిగిందనీ.కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు అనుకుంటే వెంటనే బీసీ రిజర్వేషన్లు ఇవ్వొచ్చు, కానీ బిజెపి పార్టీ తనకు పట్టనట్లు, సంబంధం లేదన్నట్లు ఉంటు, బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్, బిజెపి పార్టీ లే అని వారు విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పై బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది, అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానానికి మద్దతు తెలపడం జరిగింది, అఖిల పక్ష భేటీలో మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కోచెర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సం ఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా, బీసీ మహిళా సంఘం అధ్యక్షులు బి మని మంజరి సాగర్, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com